మానేరు
# జనత ®
తెలుగు దినపత్రిక    ఇది జనం గొంతుక

24.1.2026
శనివారం Saturday
సంపుటి (Volume): 10
సంచిక (Issue) : 275
పేజీలు : 8
Pages : 8
వెల : 2
Published from : Karimnagar

సమస్య ఏదైనా
జనం కోసం జనతా..
ఇదే మా ఆహ్వానం
ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధి మీడియా
ప్రజా సమస్యలను వెలికితీసి..
వాటి పరిష్కారానికి పునాది వేసేది మీడియా
మీ సమస్య ఏదైనా మీ తరుపున నిలబడి
అటు అధికారులను గానీ,ఇటు రాజకీయ నాయకులను గానీ
నిలదీస్తూ, నిజాన్ని నిగ్గు తేలుస్తుంది జనతా..
రండి..మీ కలాన్ని కదపండి..
మీ గళాన్ని వినిపించండి.
అందరం కలిసికట్టుగా..
"జనతా"తో కలిసి ప్రజా సమస్యలపై పోరాడుదాం..!!
మొక్కవోని దీక్షతో పని చేద్దాం.. తగ్గేదేలే..!
జనం కోసం "జనతా"..

శుభాకాంక్షలు..
సంప్రదించాల్సిన మొబైల్ నంబర్.. 7989867251
- ఎడిటర్

## టీమిండియా సూపర్ విక్టరీ
న్యూజిలాండ్‌తో రెండో టీ20లో
భారత్ 7 వికెట్ల తేడాతో విజయం



7



# సిట్ ప్రశ్నలకు సమాధానం ఇచ్చా
## లీకులతో దుష్ప్రచారం గురించి అడిగా
## అధికారులు నీళ్లు నమిలారు



వేసిన ప్రశ్నలే మళ్లీ వేసి విసిగించారు
చట్టాలను గౌరవించే పౌరులం కాబట్టి విచారణకు సహకరిస్తున్నాం
మా ఆరోపణలపై విచారణకు సిట్ ఎందుకు వేయరో చెప్పాలి
అసమర్థ పాలనను కప్పిపుచ్చుకునేందుకు రేవంత్ కాలక్షేప కథాచిత్రాలు
తెలంగాణలో గన్ కల్చర్‌న్ను పెంచి పోషిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
సిట్ విచారణ అనంతరం తెలంగాణ భవన్ లో మీడియాతో కేటీఆర్

**జనతా న్యూస్, హైదరాబాద్ :** తమ రెండేళ్ల అసమర్థ పాలనను కప్పిపుచ్చుకుని ప్రజల దృష్టి మరల్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కాలక్షేప కథాచిత్రాలు నడిపిస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సిట్ అధికారులు అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చానని ఆయన తెలిపారు. విచారణ పేరుతో సీఎం రేవంత్రెడ్డి డైవర్షన్

మిగతా 2 లో



## చట్టప్రకారమే ట్యాపింగ్ విచారణ
ఆధారాలు, రికార్డుల ఆధారంగా కేటీఆర్ విచారణ
సిట్ చీఫ్ సజ్జనార్ వెల్లడి



## టీవీ సీరియల్‌లా సాగుతున్న సిట్ విచారణ
ఫోన్ ట్యాపింగ్ దొంగలను పట్టుకోని ప్రభుత్వం
కెసిఆర్ కుటుంబం ఎందరి జీవితాలనో నాశనం చేసింది
కేంద్రమంత్రి బండి సంజయ్ ఆరోపణలు




## కొత్త రైళ్లకు ప్రధాని పచ్చజెండా
### తెలుగు రాష్ట్రాలకు మరో సర్వీస్

కేరళలో మూడు అమృత్ భారత్, ఒక ప్యాసింజర్ రైలును ప్రారంభించిన ప్రధాని
తిరువనంతపురం నుంచి తెలంగాణలోని చర్లపల్లికి కొత్త అమృత్ భారత్ సర్వీసు
నాన్-ఏసీ కోచ్‌లలోనూ సీసీటీవీ, చార్జింగ్ సాకెట్ల వంటి మెరుగైన సౌకర్యాలు
సామాన్యులకు తక్కువ ధరలో సౌకర్యవంతమైన ప్రయాణం లక్ష్యంగా ఈ రైళ్లు
ఈ కొత్త రైళ్ల నిర్వహణ బాధ్యతలను చూడనున్న దక్షిణ రైల్వే

ప్రధాని నరేంద్ర మోదీ కేరళలో కొత్త రైల్వే సేవలకు ఈరోజు పచ్చజెండా ఊపారు. తిరువనంతపురం నుంచి మూడు కొత్త అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లతో పాటు ఒక ప్యాసింజర్ రైలును ఆయన ప్రారంభించారు. దేశంలో రైల్వే కనెక్టివిటీని ఆధునికీకరించే ప్రయత్నాల్లో భాగంగా ఈ కొత్త సర్వీసులను అందుబాటులోకి తెచ్చారు. కొత్తగా ప్రారంభించిన వాటిలో తిరువనంతపురం-చర్లపల్లి, నాగర్‌కోయిల్-మంగళూరు, తిరువనంతపురం-తాంబరం అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌లు ఉన్నాయి.

4

## జనగణనకు కేంద్రం రంగం సిద్ధం
33 ప్రశ్నలతో వివరాల సేకరణ
గెజిట్ విడుదల చేసిన సర్కార్


3


## ఇంకెన్నాళ్లీ డైవర్షన్ పాలిటిక్స్



సృజన్ బాగోతంతో సిట్ నోటీసులు
రెండేళ్లయినా లీకుల వ్యావహారమేనా
కోల్ స్కామ్‌తో కాంగ్రెస్ పతనం ఖాయం
మీడియా సమావేశంలో హరీష్ రావు విమర్శలు

సీఎం రేవంత్‌వి డైవర్షన్ పాలిటిక్స్ అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సెటైర్లు గుప్పించారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు శుక్రవారం మీడియాతో మాట్లాడారు. నాడు కోల్ స్కాం యూపీఏ ప్రభుత్వ పతనానికి కారణమైందని ప్రస్తావించారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వ పతనానికి కోల్ స్కాం నాందిగా మారిందని తెలిపారు.

3



## మేడారం జాతరకు కేంద్రం భారీ సహాయం
రూ.3 కోట్ల 70 లక్షల నిధుల విడుదల
కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చొరవతో మంజూరు

.. వివరాలు 2లో



## వ్యవసాయం ఓ విజ్ఞానం
జై కిసాన్‌కు తోడు..
జై విజ్ఞాన్..జై అనుసంధాన్
గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పిలుపు
సూర్యాపేటలో పలు కార్యక్రమాలకు హాజరు

'వ్యవసాయం ఒక విజ్ఞానమని' ఇప్పటివరకు ఉన్న జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్ నినాదం ప్రస్తుతం జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్ ,జై అనుసంధాన్ గా మారిందని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. శుక్రవారం ఆయన సూర్యాపేట జిల్లా, మఠంపల్లి మండలం, మట్టపల్లి లోని శ్రీ లక్ష్మీనరసింహస్వామిని సతీ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

3

## నిరాధార ఆరోపణలతో పరువుకు భంగం
మాజీ ఎమ్మెల్యే మెతకు ఆనంద్‌కు స్పీకర్ నోటీసులు

.. వివరాలు 2లో







## అమెరికా మరో సంచలన నిర్ణయం
డబ్ల్యూహెచ్‌వో నుంచి వైదులుగుతున్నట్లు ప్రకటన

.. వివరాలు 4లో

# మేడారం జాతరకు కేంద్రం భారీ సహాయం

## రూ.3 కోట్ల 70 లక్షల నిధుల విడుదల

## కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చొరవతో మంజూరు

**న్యూఢిల్లీ,జనవరి23 :** ఎట్టకేలకు మేడారం జాతరకు కేంద్రం భారీ సహాయాన్ని అందించింది. కేంద్ర ప్రభుత్వం రూ.3 కోట్ల 70 లక్షల నిధులను విడుదల చేసింది. గిరిజన కుంభమేళాగా ప్రసిద్ధి చెందిన, ఆసియాలోనే అతిపెద్ద గిరిజన పండుగ అయిన మేడారం జాతరకు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి చొరవతో ఈ నిధులను విడుదల చేసింది. కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ, గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖలు సంయుక్తంగా నిధులు మంజూరు చేశాయి. రెండేళ్లకు ఒకసారి నిర్వహించే మేడారం జాతరకు దేశ వ్యాప్తంగా కోట్లాది మంది భక్తులు తరలివస్తుండటంతో.. భక్తులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ఈ నిధులను విడుదల చేసినట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది.కేంద్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో 'గిరిజన సర్క్యూట్' పథకం కింద ఇప్పటికే మేడారం పరిసర ప్రాంతాల్లో పర్యాటక అభివృద్ధి పనులు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ పథకం కింద గతంలో సుమారు రూ.80 కోట్ల వ్యయంతో ములుగు, లక్నవరం, మేడారం, తాడ్వాయి, దామరవాయి, మల్లూరు, బొగత జలపాతం వంటి ప్రాంతాల్లో పర్యాటకులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, అభివృద్ధి పనులు కల్పించారు. రోడ్లు, వసతి సౌకర్యాలు, పర్యాటక సమాచార కేంద్రాలు, ఇతర సదుపాయాలు కల్పించడంతో ఈ ప్రాంతాలకు పర్యాటక ఆకర్షణ మరింత పెరిగింది. సమ్మక్క – సారలమ్మల జాతరగా ప్రసిద్ధి చెందిన మేడారం జాతర గిరిజన సంప్రదాయాలు, విశ్వాసాలకు ప్రతీకగా నిలుస్తోంది. ప్రతి జాతరతో భక్తుల సంఖ్య పెరుగుతుండటంతో కేంద్ర ప్రభుత్వం నిరంతరంగా సహకారం అందించడం గిరిజన సంస్కృతి పరిరక్షణకు తోడ్పడుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. యునెస్కో ప్రపంచ వారసత్వ హోదా పొందిన రామప్ప దేవాలయం అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం రూ.140 కోట్లను వెచ్చిస్తోంది. రామప్ప ఆలయం, మేడారం జాతర, పరిసర అటవీ ప్రాంతాలు అన్నింటినీ కలిపి తెలంగాణ గిరిజన, ఆధ్యాత్మిక పర్యాటకానికి ప్రత్యేక గుర్తింపునిచ్చేలా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. అమ్మవార్లకు బంగారం(బెల్లం) సమర్పించి మొక్కులు తీర్చుకునేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి, పొరుగు రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు మేడారం జాతరకు తరలివస్తుంటారు. ఈ నేపథ్యంలో భక్తుల రవాణా సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే శాఖ జాతర జరిగే నాలుగు రోజుల పాటు 30 ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. ఈ రైళ్ల ద్వారా తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల నుంచి భక్తులు సులభంగా మేడారం చేరుకునేలా ఏర్పాటు చేశారు.

# బాసరలో వసంతపంచమి వేడుకలు

## చిన్నారులకు జోరుగా అక్షరాభ్యాసాలు

## పట్టువస్త్రాలు సమర్పించిన శైలజారామయ్యర్



**నిర్మల్,జనవరి23 :** బాసర జ్ఞాన సరస్వతి ఆలయంలో వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎండోమెంట్ ప్రత్యేక కమిషనర్ శైలజారామయ్యర్ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆమెతో పాటు జిల్లా కలెక్టర్ తదితరులు ఆలయానికి చేరకుని వసంతపంచమి ఉత్సవాల్లో పాల్గొన్నారు. బిజెపి పక్ష నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి తదితరులు కూడా పాల్గొన్నారు. ఉదయం ఆలయం చేరుకున్న శైజలారామయ్యర్‌కు ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. శ్రీ జ్ఞాన సరస్వతీదేవిని దర్శించుకునేందుకు శుక్రవారం తెల్లవారుజాము నుంచే భక్తులు తరలివచ్చారు. దీంతో ఆలయంలో రద్దీ నెలకొంది. క్యూలైన్లలో బారులు తీరారు. చిన్నారులకు అక్షరాభ్యాసం కోసం పెద్ద ఎత్తున తల్లిదండ్రులు కూడా తరలివచ్చారు. అమ్మవారి సన్నిధిలో చిన్నారులతో అర్చకులు అక్షరాభ్యాసం చేయించారు. వసంత పంచమి సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. తెల్లవారుజామున 1.30 గంటలకు శ్రీ జ్ఞాన సరస్వతీదేవి, మహాలక్ష్మి, మహాకాళి అమ్మవార్లకు అభిషేకంతో పాటు మంగళవాయిద్య సేవ, సుప్రభాత సేవ, అభిషేకం నిర్వహించారు. వేకువజామున జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈవో అంజనాదేవి, సీఐ కిరణ్, ఎస్సై నవనీత్‌రెడ్డి ఏర్పాట్లు చేశారు. దర్శనానికి వచ్చే భక్తులకు దేవస్థానం తరఫున పాలు, బిస్కెట్లు పంపిణీ చేశారు. తెల్లవారు జామునుంచే ప్రత్యేక అక్షరాభ్యాసం, కుంకుమార్చన పూజలు మొదలయ్యాయి. వేకువ జామునుంచే భక్తుల రద్దీ కొనసాగుతోంది. గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకున్నారు.

# నిరాధార ఆరోపణలతో పరువుకు భంగం

## మాజీ ఎమ్మెల్యే మెతకు ఆనంద్‌కు స్పీకర్ నోటీసులు

**వికారాబాద్,జనవరి23 :** వికారాబాద్ మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ వికారాబాద్ అధ్యక్షుడు మెతుకు ఆనంద్‌కు తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ లీగల్ నోటీసులు పంపారు. తన న్యాయవాది ద్వారా ఈ నోటీసులు పంపిన స్పీకర్.. పలు అంశాలను అందులో ప్రస్తావించారు. ఆనంద్ తనపై నిరాధార ఆరోపణలు చేసి వ్యక్తిగత ప్రతిష్ఠకు భంగం కలిగించారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మానసికంగా క్షోభ పెట్టినందుకు మాజీ ఎమ్మెల్యే రూ.10కోట్ల నష్ట పరిహారం చెల్లించాలని స్పీకర్ నోటీసుల్లో పేర్కొన్నారు. అలాగే వారం రోజుల్లో బహిరంగంగా తనకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేకపోతే చట్టం ప్రకారం.. న్యాయస్థానాల ద్వారా తగు చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. మెతుకు ఆనంద్ ఈ ఏడాది జనవరి 14, 19 తేదీల్లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి.. తనపై నిరాధార, తప్పుడు, అసత్య, అభూత కల్పనలు, కట్టు కథలతో కూడిన అవినీతి ఆరోపణలతో పాటు చేశారని ధ్వజమెత్తారు. తన వ్యక్తిగత జీవితానికి, గౌరవానికి భంగం కలిగించే విధంగా ఆ వ్యాఖ్యలున్నాయని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నోటీసుల్లో వివరించారు.

# సిట్ ప్రశ్నలకు సమాధానం ఇచ్చా

మొదటి పేజీ తరువాయి

పొలిటిక్స్ చేస్తున్నారని ఆరోపిం చారు. అర్థం, పర్థంలేని అబాండాలతో మీడియాకు లీకులిస్తూ.. తమ వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. శుక్రవారం సిట్ విచారణ ముగిసిన అనంతరం కేటీఆర్ తెలంగాణ భవన్లో మీడియాతో మాట్లాడారు. సింగరేణి కుంభకోణంలో సీఎం రేవంత్ బావమరిది 'కింగ్ పిన్' అని ఆరోపించారు. ఈ వ్యవహారంలో జరిగిన అధికార దుర్వినియోగానికి, అక్రమాలకు తాము ఆధారాలు చూపుతున్నా.. సిట్ ఎందుకు విచారించడం లేదని ప్రశ్నించారు. మా మీద జరుగుతున్న దుష్ప్రచారంపై లీకులిస్తున్న విషయాన్ని సిట్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాళ్లను ప్రశ్నించానని, అధికారులు నీళ్లు నమిలారని కేటీఆర్ అన్నారు.



ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో తమకు ఎలాంటి సంబంధం లేదని, కేవలం రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే ప్రభుత్వం తనపై తప్పుడు కేసులు పెడుతోందని ఈ సందర్భంగా కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. తాము చేస్తున్న వైఫల్యాల నుండి ప్రజల దృష్టిని మళ్లించేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ 'ట్యాపింగ్ డ్రామా' ఆడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను ఎలాంటి తప్పు చేయలేదని, నిజాయితీగా ఉన్నాను కాబట్టే సిట్ పది సార్లు పిలిచినా విచారణకు హాజరవుతానని పదేపదే స్పష్టం చేశారు. ప్రభుత్వ నిఘా వ్యవస్థల పనితీరుపై స్పందిస్తూ, నెహ్రూ కాలం నుండి దేశంలో గూఢచారి వ్యవస్థలు ఉన్నాయని, శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసు నిఘా అనేది నిరంతరం జరిగే ప్రక్రియ అని కేటీఆర్ గుర్తుచేశారు. గతంలో తమ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు బ్యాగులతో దొరికిపోయిన సందర్భాల్లో పోలీసులు తమ విధుల్లో భాగంగా నిఘా పెట్టి ఉండవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా మంత్రుల ఫోన్లను కూడా ట్యాప్ చేయిస్తున్నారని, దీనిపై ఏ అధికారి అయినా ట్యాపింగ్ జరగడం లేదని గుండెల మీద చేయి వేసుకుని చెప్పగలరా అని ఆయన సవాల్ విసిరారు. సమాజంలో తమ ప్రతిష్టను దెబ్బ తీసేలా.. డ్రగ్స్, హీరోయిన్లతో సంబంధాలంటూ తప్పుడు ప్రచారం చేసి తన కుటుంబాన్ని తీవ్ర వేదనకు గురిచేశారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో ఎప్పుడూ ప్రత్యర్థుల కుటు ంబాలను రాజకీయాల్లోకి లాగలేదని, ప్రతిపక్షాలను వేధించలేదని గుర్తు చేశారు. పాలన చేతకాక రేవంత్ రెడ్డి ప్రభుత్వం కాలయాపన చేస్తోందని, పంచాయతీ, జిల్లా పరిషత్ ఎన్నికలను నిర్వహించడా నికి భయపడుతోందని ఎద్దేవా చేశారు. ఎన్ని కేసులు పెట్టినా, విచారణలు చేసినా తాము భయపడే ప్రసక్తే లేదని, ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తామని ఆయన తేల్చిచెప్పారు. అవినీతిపై తమ ప్రాణం పోయే వరకు పోరాడుతామని, తిరిగి కేసీఆర్ను ముఖ్యమంత్రిని చేసుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

### సోషల్ మీడియాలో అవాస్తవాలు ప్రచారం..

ముఖ్యంగా సోషల్ మీడియాలో, కొన్ని మీడియా సంస్థల్లో ప్రచారం జరుగుతున్న హీరోయిన్ల ఫోన్ ట్యాపింగ్ అంశంపై కేటీఆర్ సూటిగా స్పందించారు. "కొంతమంది హీరోయిన్ల ఫోన్లను ట్యాప్ చేసి వారిని బెదిరించినట్లు బయట విపరీతంగా ప్రచారం జరుగుతోంది.. ఇది వాస్తవమా కాదా అని నేను సిట్ అధికారులనే నేరుగా అడిగాను. దానికి వారు అలాంటిదేమీ లేదని, అది వాస్తవం కాదని స్పష్టం చేశారు" అని కేటీఆర్ వెల్లడించారు. కేవలం తమ వ్యక్తిత్వ హననానికి పాల్పడటానికే ఇలాంటి అసత్య ప్రచారాలను ప్ర భుత్వం లీకుల రూపంలో వదులుతోందని ఆయన ధ్వజమెత్తారు. తాను సిట్ అధికారులను బెదిరించినట్లుగా ప్రచారం చేశారని.. కాంగ్రెస్ వాళ్లుక ఎలా తెలిసిందని ప్రశ్నించారు. విచారణ సమయంలో జరుగుతున్న లీకులపై అధికారులను గట్టిగా నిలదీశానని కేటీఆర్ వెల్లడించారు. విచారణ గదిలో ఉన్న అంశాలు బయటకు ఎలా వస్తున్నాయని, ఒకవేళ తానే లీకులు ఇచ్చానని అనుకుంటే.. తన ఎదురుగా ఉన్న అధికారుల ఫోన్లను కూడా సీజ్ చేయాలని సిట్ అధికారులను డిమాండ్ చేసినట్లు తెలిపారు. గతంలో ఇంటెలిజెన్స్ వ్యవస్థలు ఎలా ఉండేవో, ఇప్పుడు ఎలా ఉన్నాయో అందరికీ తెలుసని.. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం పోలీసు వ్యవస్థను వాడుకోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు.

### నాతో.. విచారణలో ఏ రావూ పాల్గొనలేదు

రాధాకిషన్ రావుతో తనను ముఖాముఖి కూర్చోబెట్టలేదని స్పష్టం చేశారు. విచారణలో తనతో పాటు ఏ రావు లేరన్నారు. చివరగా, ఎన్ని కుట్రలు చేసినా ప్రజల పక్షాన పోరాటాన్ని ఆపబోమని కేటీఆర్ పునరుద్ఘాటించారు. ఆరు గ్యారెంటీలను అమలు చేయలేక, రైతుల సమస్యలను పరిష్కరించలేక రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇలాంటి కేసులతో కాలక్షేపం చేస్తోందని విమర్శించారు. ఈ లీకులను, తప్పుడు ప్రచారాలను పార్టీ శ్రేణులు , ప్రజలు నమ్మవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. తాము చట్టానికి కట్టు బడి ఉంటామని, న్యాయస్థానాల్లోనే అన్ని విషయాలు తేలుతాయని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు.

# చట్టప్రకారమే ట్యాపింగ్ విచారణ

## ఆధారాలు, రికార్డుల ఆధారంగా విచారణ

## సిట్ చీఫ్ సజ్జన్నార్ వెల్లడి



**హైదరాబాద్,జనవరి23 :** మాజీ మంత్రి కేటీఆర్ ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణకు శుక్రవారం హాజరైన అనంతరం సిట్ చీఫ్ సజ్జనార్ స్పందించారు. ఆధారాలు, రికార్డులు ముందుంచి కేటీఆర్‌ను విచారణ జరిపామని స్పష్టం చేశారు. సాక్ష్యులను ప్రభావితం చేయొద్దని చెప్పామని తెలిపారు. అవసరమైతే మళ్లీ విచారణకు పిలుస్తామని చెప్పామని ప్రస్తావించారు. కేటీఆర్‌ను ఒంటరిగానే విచారించామని సజ్జనార్ పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేవలం భద్రతా కారణాల దృష్ట్యా మాత్రమే జరిగిందని వివరించారు. ఇందులో ఎలాంటి చట్టవ్యతిరేకత లేదని కొన్ని మీడియా వర్గాలు, వ్యక్తులు నిరాధారమైన, తప్పుదోవ పట్టించే సమాచారాన్ని ప్రచారం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని వెల్లడించారు. దర్యాప్తు సంస్థకు ఇలాంటి తప్పుడు కథనాలతో సంబంధం లేదని స్పష్టం చేశారు. ఈ దర్యాప్తు పూర్తిగా చట్టప్రకారం, నిష్పక్షపాతంగా, వృత్తిపరమైన ప్రమాణాలతో జరుగుతోందనిపేర్కొన్నారు. రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, జర్నలిస్టులు, న్యాయమూర్తులు, ప్రముఖులతో సహా వేలాది మంది పౌరుల ఫోన్లను అనధికారికంగా, చట్టవిరుద్ధంగా ఇంటర్‌సెప్షన్ (ట్యాపింగ్), నిఘా పెట్టారనే ఆరోపణలపై తాము విచారణ చేస్తున్నామని సజ్జనార్ స్పష్టం చేశారు.

# మంత్రులను, ఎమ్మెల్యేలను తరిమి కొడుతున్నారు

## చెప్పడానికి..చేయడానికి ఏమీలేక విమర్శలు

## ప్రభుత్వంపై మండిపడ్డ మాజీమంత్రి శ్రీనివాసగౌడ్



**హైదరాబాద్,జనవరి23 :** రాష్ట్ర ప్రభుత్వానికి చెప్పడానికి, చేయడానికి ఏమీ లేదని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలను ప్రజలు తరిమికొడుతున్నారని తెలిపారు. బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు సర్పంచ్‌లుగా గెలిచారని పేర్కొన్నారు. నేను చనిపోయే పరిస్థితి వచ్చిందంటూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారని అన్నారు. మున్సిపల్ ఎన్నిలక ముందు డ్రామాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ చేస్తలేమని డీజీపీ చెప్పాలని శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. డిపార్ట్‌మెంట్ చేసే పనులకు ప్రభుత్వానికి సంబంధం లేదని స్పష్టం చేశారు. అరాచక శక్తులు రాష్ట్రాన్ని ఏలుతున్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కయి బీఆర్ఎస్‌ను బద్నాం చేస్తున్నాయని విమర్శించారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని విమర్శించారు. హామీలు అమలు చేయలేక.. పోలీసులతోనే ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని తెలిపారు. పోలీసులతోనే నామినేషన్లు వేయిస్తున్నారని పేర్కొ?న్నారు. జడ్చర్లలో కాంగ్రెస్ నాయకుడు ఎస్సై గల్లా పట్టుకున్నాడని తెలిపారు. పోలీసులను కొడుతుంటే ప్రజాస్వామ్యం ఎక్కడుందని ప్రశ్నించారు. నిజాయితీగా పనిచేసే పోలీసులను లూప్‌లైన్‌లో పెడుతున్నారని అన్నారు. జీవితాలు త్యాగం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకున్నామని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఇప్పుడు తెలంగాణ ద్రోహులు ఆ వ్యవస్థలను ఆగం చేస్తున్నారని మండిపడ్డారు. మంత్రులు ఓయూ, అశోక్ నగర్ వెళ్లి మాట్లాడే పరిస్థితి లేదని అన్నారు. హైదరాబాద్‌లో మహిళలకు రక్షణ లేదన్నారు.

# టీవీ సీరియల్‌లా సాగుతున్న సిట్ విచారణ

## ఫోన్ ట్యాపింగ్ దొంగలను పట్టుకోని ప్రభుత్వం

## కెసిఆర్ కుటుంబం ఎందరి జీవితాలనో నాశనం చేసింది

## కేంద్రమంత్రి బండి సంజయ్ ఆరోపణలు



**కరీంనగర్,జనవరి23 :** ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ సీరియల్‌లా కొనసాగుతోందని కేంద్రమంత్రి బండి సంజయ్ ఎద్దేవా చేశారు. దొంగే దొంగ అన్నట్లు కేటీఆర్ వ్యవహారం ఉందన్నారు. కరీంనగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో సంజయ్ మాట్లాడారు. సిట్ విచారణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం నా ట కా లా డు తోoదని విమర్శించారు. కేటీఆర్ సిరిసిల్ల కేంద్రంగా అక్రమంగా ఫోన్లు ట్యాప్ చేయించారు. ఆయన చేసిన దారుణాలతో కొన్ని కుటుంబాలు మునిగాయి. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎలాంటి అరెస్టులు జరగవు. కేసీఆర్ కుటుంబసభ్యులను అరెస్ట్ చేసే ధైర్యం ఈ ప్రభుత్వానికి లేదని తేలిపోయింద న్నారు. దేశభద్రత కోసం జరిగే ట్యాపింగ్‌కు..తెలంగాణలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధమే లేదు. మావోయిస్టుల పేరుతో హీరోయిన్లు, వ్యాపారులు, రాజకీయ నేతలు, జడ్జీల ఫోన్లు ట్యాప్ చేశారు. సిట్‌లో మంచి అధికారులు ఉన్నారు.. కానీ ప్రభుత్వం వారికి స్వేచ్ఛను ఇవ్వడం లేదన్నారు. ఈ కేసులో ఒక్క రాజకీయ నేతనైనా అరెస్ట్ చేశారా అని ప్రశ్నించారు. మా ప్రభుత్వం అధికారంలో ఉండి ఉంటే కేసీఆర్ కుటుంబ సభ్యులపై చర్యలు చేపట్టేవాళ్లం. తప్పు చేసిన నేతలు, అధికారులను అరెస్ట్ చేయాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో చాలా మంది పారిశ్రామిక వేత్తలను బెదిరించి కోట్లు వసూలు చేశారని ఆరోపించారు. సినిమా హీరోయిన్ల ఫోన్లను ట్యాప్ చేసి లాభపడ్డారని ఆరోపించారు. స్వయంగా తన ఫోన్ ట్యాప్ అయిందని సీఎం,పలువురు మంత్రులే చెప్పారన్నారు.. జడ్జిల ఫోన్లు, ప్రతిపక్ష నేతల ఫోన్లు కూడా ట్యాపింగ్ చేశారని బండి సంజయ్ చెప్పారు. కేసీఆర్ కుటుంబమే ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడిందన్నారు బండి సంజయ్. ఎలక్టోర్ బాండ్ల పేరుతో బీఆర్ఎస్ కోట్లు వసూలు చేసిందన్నారు. ఎంత మంది ఆస్తులను జప్తు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. మాజీ పోలీస్ అధికారి ప్రభాకర్ రావును కాపాడేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆరోపించారు. ఇంత హడావుడి చేస్తున్న సిట్ ఏం సాధించిందని బండి సంజయ్ ప్రశ్నించారు. ఇప్పటి వరకు ఒక్క రాజకీయ నేతను అరెస్ట్ చేయలేదన్నారు. కాంగ్రెస్ కొండను తవ్వి ఎలుకను పట్టుకోలేకపోతుందన్నారు. ఫోన్ ట్యాపింగ్ తో వేల కోట్ల రూపాయలు చేతులు మారాయని ఆరోపించారు. సిట్ విచారణ పేరుతో ప్రభుత్వం టైం పాస్ చేస్తుందన్నారు బండి సంజయ్ . స్వయంగా కేసీఆర్ కూతురే ఫోన్ ట్యాప్ అయిందని చెప్పిందన్నారు. కేసీఆర్ భయానికి యాచకులు కూడా వాట్సప్ కాల్స్ మాట్లాడుతున్నారని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలోనే ఫోన్ ట్యాపింగ్ పై కంప్లైంట్ చేశానని బండి సంజయ్. తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏర్పాటు చేసిన సిట్ లో ఆఫీసర్లు నిజాయితీ పరులని.. వారికి స్వేచ్ఛనివ్వాలన్నారు బండి సంజయ్. అవినీతి ఆరోపణలను డైవర్ట్ చేయడానికి హడావిడి చేస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ కుటుంబాన్ని అరెస్ట్ చేసే దమ్ము రేవంత్ సర్కార్ కు లేదన్నారు బండి సంజయ్. ఏబీసీ ఆఫీస్ కు ..ఫాంహౌస్ కు డీల్ కుదరడం లేదని అందుకే కేసును సాగదీస్తున్నారని చెప్పారు. అన్ని ఆధారాలుంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. తప్పు చేసిన పోలీసులు, అధికారులపై చర్యలు తీసుకుంటేనే ప్రజలకు నమ్మకం కల్గుతుందన్నారు బండి సంజయ్.

మానేరు జనత
తెలుగు దినపత్రిక ఇది జనం గొంతుక



# ఇంకెన్నాళ్లీ డైవర్షన్ పాలిటిక్స్

**సృజన్ బాగోతంతో సిట్ నోటీసులు**
**రెండేళ్లయినా లీకుల వ్యావహారమేనా**
**కోల్ స్కామ్‌తో కాంగ్రెస్ పతనం ఖాయం**
**మీడియా సమావేశంలో హరీష్ రావు**



**హైదరాబాద్,జనవరి23 :** సీఎం రేవంత్‌వి డైవర్షన్ పాలిటిక్స్ అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సెటైర్లు గుప్పించారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు శుక్రవారం మీడియాతో మాట్లాడారు. నాడు కోల్ స్కాం యూపీఏ ప్రభుత్వ పతనానికి కారణమైందని ప్రస్తావించారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వ పతనానికి కోల్ స్కాం నాందిగా మారిందని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి బామ్మర్ది బాగోతం బయటపెట్టినందుకే నోటీసులు పంపించారని చెప్పుకొచ్చారు. కోల్ స్కాంపై సీబీఐ లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఉడత బెదిరింపులకు భయపడేది లేదని హరీశ్‌రావు హెచ్చరించారు. ధైర్యం ఉంటే సిట్ విచారణ వీడియో బయటపెట్టాలని సవాల్ విసిరారు. లీకులతో ప్రభుత్వాన్ని ఎంతకాలం నడుపుతారని ప్రశ్నించారు. సీఎం రేవంత్‌రెడ్డి వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. సిట్.. పొట్టు.. లట్టుకి భయపడేది లేదని ఎద్దేవా చేశారు. మీ అవినీతిని బయటపెట్టే వరకు ఊరుకునేది లేదని హెచ్చరించారు. సింగరేణిలో సోలార్ పవర్ స్కాం బయటపడిందని ఆరోపించారు. నాడు సింగరేణి సిరుల గనిగా ఉండేదని తెలిపారు. నేడు సింగరేణి సృజన్ గనిగా మారిందని విమర్శలు చేశారు. మంత్రుల మధ్య వాటాల పంచాయతీ నడుస్తోందని ఆరోపించారు. మంత్రుల పంచాయతీ కాంగ్రెస్‌కు ఉరితాడులా మారిందని ఆక్షేపించారు. సృజన్ వ్యవహారం బయటపెట్టిన తర్వాత.. కాంగ్రెస్ ప్రభుత్వానికి కంటిమీద కునుకు లేదని విమర్శించారు. అవినీతిని కప్పిపుచ్చుకునేందుకే సిట్ నోటీసుల పేరుతో డ్రామాలు ఆడుతున్నారని హరీశ్‌రావు ఆగ్రహించారు. సిట్ విచారణపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. లోపల ఏదో జరుగుతోందని తప్పుడు లీకులు ఇస్తున్నారని ఆరోపించారు. లీకులతో వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. కట్టుకథలతో ఇంకెన్నాళ్లు ప్రభుత్వాన్ని నడుపుతారని నిలదీశారు. సీఎం రేవంత్‌రెడ్డి బంధువు భూ కుంభకోణాన్ని ఆధారాలతో సహా బయటపెట్టామని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. ఆధారాలతో సహా బయటపెట్టేసరికి ప్రభుత్వానికి కంటిమీద కునుకు లేకుండా అయ్యిందని ఎద్దేవా చేశారు. కుంభకోణం ఎలా బయటకు వచ్చిందని వారంతా తలలు పట్టుకుంటున్నారని తెలిపారు. సింగరేణిలో 107 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్‌లో పెద్ద కుంభకోణం జరిగింది. ఎంఎస్ఎంఈలు పాల్గొనకూడదని మూడింటికి కలిపి ఒకేసారి టెండర్లు పిలిచారు. సోలార్ పవర్ టెండర్ అనుమతులు కఠినం చేశారు. ప్రభుత్వం అనుకున్న వారికి టెండర్లు కట్టబెట్టేందుకు నిబంధనలు మార్చారు. దేశ వ్యాప్తంగా ఒక మెగావాట్ సోలార్ పవర్ ఉత్పత్తికి రూ. 3కోట్లు అవుతుంది. రాష్ట్రంలో మాత్రం ఒక మెగావాట్ సోలార్ ఉత్పత్తికి రూ. 5.04 కోట్లు ఇచ్చారు. అదనంగా సింగరేణి భూములు కూడా ఇచ్చారు. సింగరేణిలో సోలార్ పవర్ ఉత్పత్తికి రూ. 214 కోట్లు అదనంగా చెల్లించారు. సింగరేణిలో మరో సోలార్ పవర్‌ప్లాంట్‌లోనూ స్కామ్ చేశారు. బొగ్గు కుంభకోణాన్ని బీఆర్ఎస్ బయటపెట్టిన తర్వాతే కిషన్‌రెడ్డి సమీక్ష చేస్తున్నారన్నారు.

# వ్యవసాయం ఓ విజ్ఞానం

**జై కిసాన్‌కు తోడు..జై విజ్ఞాన్..జై అనుసంధాన్**
**గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పిలుపు**
**సూర్యాపేటలో పలు కర్యాక్రమాలకు హాజరు**




**సూర్యాపేట,జనవరి23 :** 'వ్యవసాయం ఒక విజ్ఞానమని' ఇప్పటివరకు ఉన్న జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్ నినాదం ప్రస్తుతం జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్ ,జై అనుసంధాన్ గా మారిందని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. శుక్రవారం ఆయన సూర్యాపేట జిల్లా, మఠంపల్లి మండలం, మట్టపల్లి లోని శ్రీ లక్ష్మీనరసింహస్వామిని సతీ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు, వేద పండితులు,అధికారులు గవర్నర్ కు పూర్ణకుంభంతో స్వాగతం పలికి వేదాశీర్వచనం ఇచ్చి ప్రసాదం అందజేశారు.దేవాలయ ఆవరణలో వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ని సందర్శించి లబ్దిదారులు, విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. ఆ తర్వాత వేదిక వద్ద హుజూర్‌నగర్ సమీపంలోని ముగ్దుమ్ నగర్ వద్ద 100 ఎకరాలలో 150 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న వ్యవసాయ కళాశాలకు శంకుస్థాపన చేశారు .అంతేగాక కోదాడ సమీపంలో 50 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న జవహర్ నవోదయ విద్యాలయానికి శంకుస్థాపన చేయడమే కాక, మట్టపల్లి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో కోటి రూపాయల వ్యయంతో నిర్మించనున్న యాత్రికా సదన్, నూతన కిచెన్ షెడ్ కు, మరో కోటి రూపాయల వ్యయంతో నిర్మించే డార్మెటరీ బిల్డింగులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర గవర్నర్ మాట్లాడుతూ వసంత పంచమి రోజున పవిత్ర కృష్ణానది తీరాన ఉన్న మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకోవడం సంతోషమని అన్నారు. అలాగే రైతులకు ఉపయోగపడే వ్యవసాయ కళాశాలకు, విద్యార్థులకు ఉపయోగపడే నవోదయ పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన చేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. 'వ్యవసాయం ఒక విజ్ఞానమని', ఇంతకు పూర్వం దేశంలో జై జవాన్, జై కిసాన్, నినాదం ఉండేదని, ఆ తర్వాత జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్ నినాదం వచ్చిందని,ప్రస్తుతం ఇది జై జవాన్ ,జై కిసాన్, జై విజ్ఞాన్, జై అనుసంధాన్ గా మారిందని తెలిపారు. గంగ ,యమునా, సరస్వతి లాగే కృష్ణ, గోదావరి, కావేరి నదులు ఉండడం, మట్టపల్లిలో స్వయంభు లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ఉండడం ఇక్కడి ప్రజల అదృష్టమని అన్నారు. జిల్లాలో పెద్ద ఎత్తున వ్యవసాయం సాగు చేయడం, ప్రత్యేకించి పామాయిల్ పెంపకం చేపట్టడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ రైతులకు రెండు కోట్ల 47 లక్షల రూపాయల విలువ చేసే వ్యవసాయ యంత్ర పరికరాల ప్రొసీడింగ్స్ ను అందజేశారు. అంతేకాక స్వయం సహాయక మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ కింద 504 కోట్లు, ఆదాయ వనరుల ను పెంపొందించేందుకు మరో 89 కోట్ల రూపాయల చెక్కులను అందజేశారు. రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో ఏ రాష్ట్రంలో పండించని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా వరి ధాన్యాన్ని పండిస్తున్నామని, దేశంలో ఎక్కడా లేనివిధంగా 85శాతం మందికి ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్నామని తెలిపారు. మట్టపల్లి అభివృద్ధికి తన వంతు శాయ శక్తుల ఇదివరకే కృషి చేశానని, భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. హుజూర్నగర్ నుండి మట్టపల్లి వరకు 80 కోట్ల రూపాయలతో డబుల్ రోడ్డు మంజూరు చేశామని, గతంలో 50 కోట్ల రూపాయలతో బ్రిడ్జి నిర్మించామని చెప్పారు. కృష్ణ ,గోదావరి జిల్లాలో ఒక చుక్క నీటిని కూడా వదులుకోమని, కృష్ణ,గోదావరి జలాల హక్కులు కాపాడుకునేందుకు ఏ పోరాటైనకైనా సిద్ధంగా ఉన్నట్లు ఆయన వెల్లడించారు. హుజూర్నగర్, కోదాడ ప్రజల జీవితాల్లో వెలుగు నింపడమే తన లక్ష్యమన్నారు. రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా 150 కోట్ల రూపాయలతో వ్యవసాయ కళాశాల, 50 కోట్ల రూపాయలతో కోదాడ సమీపంలో జవహర్ నవోదయ విద్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం సంతోషమని అన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఐటీ ,ఏఐ కన్నా వ్యవసాయ రంగమే ముందుంటుందని, సాఫ్ట్ వెర్, ఐటి సెక్టార్ ల నుండి వచ్చి వ్యవసాయ రంగంలో పనిచేసే రోజులు వస్తాయని అన్నారు. తెలంగాణ దేశానికే వరి అందించే ఏకైక రాష్ట్రంగా మారిందని, వ్యవసాయ రంగానికి ఇస్తున్న ప్రాధాన్యతలో భాగంగా వ్యవసాయ కళాశాలలు లేని ఉమ్మడి జిల్లాలలో వ్యవసాయ కళాశాలల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో భాగంగానే నిజామాబాద్,

రంగారెడ్డి జిల్లాలలో వ్యవసాయ కళాశాలలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. రెండు కోట్ల 50 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని పండించి తెలంగాణ రైతులు దేశంలోనే ముందున్నారని, అలాగే ఇతర పంటల విషయంలో సైతం రాష్ట్ర రైతులు ముందు నిలుస్తున్నారని, ప్రత్యేకించి ఆయిల్ పామ్ సాగులో తెలంగాణ ముందు ఉందని, రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రం పామాయిల్ పంటలో దేశంలో ప్రథమ స్థానంలో నిలుస్తుందని, ప్రస్తుతం 10 లక్షల ఎకరాలలో పామాయిల్ తోటలు పండిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అత్యధికంగా సన్నబియ్యాన్ని సాగు చేయడంతో పాటు, పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్న ఘనత తమదేనన్నారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి ,రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ అల్తాఫ్ జానయ్య, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడారు. మ్మెల్సీ శంకర్ నాయక్ వందన సమర్పణ చేయగా, పార్లమెంట్ సభ్యులు కుందూర్ రఘువీర్ రెడ్డి, శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, కుందూర్ జయవేర్ రెడ్డి, కోదాడ శాసన సభ్యురాలు పద్మావతి, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్రమోహన్, జిల్లా ఎస్పీ కే. నరసింహ, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు పక్కా

**మంత్రి వివేక్ వెంకటస్వామి ధీమా**



**సంగారెడ్డి,జనవరి23 :** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు పక్కా అని ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చా ర్జి మంత్రి గడ్డం వివేక్వెంకటస్వామి ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ బై పోల్, సర్పంచ్ ఎన్నికల తర్వాత పార్టీ శ్రేణుల్లో కొత్త జోష్ వచ్చిందన్నారు. పటాన్ చెరు నియోజకవర్గం ముత్తంగి, జిన్నారంలో మంత్రి పర్యటించారు. ఇస్నాపూర్, ఇంద్రేశం, గుమ్మడిదల, జిన్నారం, గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. నియోజకవర్గంలో గ్రూపు రాజకీయాలు లేవని, తాను చేయించిన సర్వేలో పార్టీ తప్పక విజయం సాధిస్తుందని తేలిందన్నారు. అభ్యర్థుల ఎంపిక సక్రమంగా జరగాలన్నారు. టికెట్ రాని వారు నిరాశ చెందవద్దని, అలాంటి వారికి భవిష్యత్తులో అవకాశాలు ఉంటాయని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ హయాంలో కాంగ్రెస్ కార్యకర్తలు చాలా ఇబ్బందులు పడ్డారని, అందరూ కలిసి పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. కొత్త రేషన్ కార్డుల ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్న మంత్రి.. ఇండ్ల విషయంలో గత ప్ర భుత్వం ప్రజల్ని మోసం చేసిందని విమర్శించా రు. ప్రజల దగ్గరకు వెళ్ళినప్పుడు 6 గ్యారంటీల గురించి వివరించాలన్నారు. మహిళలకుకు పెట్రోల్ బంకులు శాంక్షన్ చేయిస్తామన్నారు. ఎదుటి పార్టీ విమర్శలకు గట్టి కౌంటర్అవ్వాలని సూచించారు. పఠాన్ చెరులో పోల్ మేనేజమెంట్ సరిగా లేక ఓడిపోయామన్నారు. కార్మికుల వైపే కాంగ్రెస్ పార్టీ ఉందని చెప్పారు.

# ఫోన్ ట్యాపింగ్ సర్వసాధారణం

**అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తాయి**
**బిఆర్ఎస్ నేతలను టార్గెట్ చేయడం దారుణం**
**సిట్ విచారణాధికారం సజ్జన్నార్‌కు లేదు**
**బిఆర్ఎస్ నేత, మాజీ ఐపిఎస్ ప్రవీణ్ కుమార్**

**హైదరాబాద్,జనవరి23 :** తెలంగాణ ప్రజల భద్రతతో పోలీసు అధికారులు ఆడుకుంటున్నారని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. తమ పోస్టింగ్‌ల కోసం పోలీసులు వికృత క్రీడలో భాగస్వాములయ్యారని తెలిపారు. హరీశ్‌రావు, కేటీఆర్‌కు సంబంధం లేని శాఖల గురించి పోలీసులు విచారణకు పిలిచారని మండిపడ్డారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో ఆయన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తదితరులతో కలసి మీడియాతో మాట్లాడుతూ.. ట్యాపింగ్‌కు సిట్ వేయడమే చట్ట వ్యతిరేకమని అన్నారు. కానీ 380 సాక్షులను విచారించారని మండిపడ్డారు. కానిస్టేబుళ్లు, హోంగార్డులను బలవంతంగా విచారించినట్లు తెలిసిందని అన్నారు. వారి నుంచి ఎలాంటి సమాచారం రాకపోవడంతో సీపీ సజ్జనార్ నేతృత్వంలో సిట్ వేశారని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్‌కు పోలీసులకు ఎలాంటి సంబంధం ఉండదన్నారు. ఆ విషయం డీజీపీ, సీపీ సజ్జనార్‌కు కూడా తెలుసన్నారు. ఫోన్ ట్యాపింగ్ పక్రియ గోప్యంగా జరుగుతుందని తెలిపారు. హోంమంత్రి, సీనియర్ ఐపీఎస్‌లకు కూడా ఎస్ఐబీ ఎక్కడ ఉంటుందో తెలియదని అన్నారు. ఫలానా విధంగా సమాచారం సేకరించినట్లు ప్రధాని, ముఖ్యమంత్రికి కూడా చెప్పరని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ చేసినట్టు సజ్జనార్ విచారణ ఎదుర్కొంటున్నారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఆ రోజు నోటుకు ఓటు కేసులో సజ్జనార్ ఫోన్ ట్యాపింగ్ చేశాడని కేసులు పెట్టారని అన్నారు. ఇప్పుడు అదే సజ్జనార్ ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ చేస్తా అంటున్నాడని అన్నారు. రాజకీయ నాయకులను వేధించడానికి ఏర్పాటు చేసిన సిట్‌కు సజ్జనార్ చీఫ్‌గా ఉన్నాడని తెలిపారు. సజ్జనార్ సిట్‌ను లీడ్ చేసి, ట్యాపింగ్ వ్యవహారాన్ని విచారించే నైతిక అర్హత లేదన్నారు. రూ. 50లక్షలతో దొరికినప్పుడు సీఐడీ డీసీపీగా కూడా సజ్జనార్ ఉన్నారని.. ఇంటెలిజెన్స్ చీఫ్‌గా ప్రస్తుత డీజీపీ శివధర్ రెడ్డి ఉన్నాడన్నారు. ఆనాడు సజ్జనార్, ఇంకా కొంతమంది అధికారులు తమ ఫోన్లు ట్యాప్ చేశారని ఏపీలో కేసులు ఉన్నాయని తెలిపారు. ఏ అర్హతతో ట్యాపింగ్ విచారణ చేస్తున్నారో చెప్పాలని సజ్జనార్‌ను డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో హరీశ్‌రావుపై పెట్టిన కేసు చెల్లదని సుప్రీంకోర్టు చెప్పిందని తెలిపారు. అయినప్పటికీ ఆయన్ను సిట్ విచారణకు పిలిచిందని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ తప్పు కాదని రేవంత్ రెడ్డినే గతంలో చెప్పాడు అని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. ఫోన్ ట్యాపింగ్ దేశ రక్షణ కోసం పోలీసులు చేస్తారు. ఫోన్ ట్యాప్ చేయడం నేరం కాదని.. దేశ రక్షణ కోసం ట్యాపింగ్ చేయవచ్చని నాడు ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు మన్మోహన్ సింగ్ చెప్పిన వీడియోని చూపించారు. మరి ఈ రోజు ఇదే ముఖ్యమంత్రి బీఆర్ఎస్ నేతలపై ట్యాపింగ్ మీద కేసులు పెడుతున్నాడని విమర్శించారు. అన్ని ప్రభుత్వాలు ఫోన్ ట్యాపింగ్ చేస్తాయి. కానీ దీని మీద ఏ రాష్ట్రంలో కూడా చర్చ జరగడం లేదని దేశ భద్రత రీత్యా ఫోన్ ట్యాపింగ్ నేరం కాదనే విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. ఎన్ని కుట్రలు చేసినా కేటీఆర్‌ను ఏమీ చేయలేరన్నారు. బీఆర్ఎస్ ఫార్టీ ప్రజల పక్షాన పోరాడుతుందని స్పష్టం చేశారు.ఫోన్ ట్యాపింగ్ అత్యంత గోప్యంగా జరగాల్సిన విషయమని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. కానీ దాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం బజారున పడేసిందని మండిపడ్డారు. తెలంగాణలోని సంపదను పక్క రాష్ట్రాలు దోచుకుంటున్నాయని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. కాంగ్రెస్ నేతల దోపిడీని, అవినీతిని బీఆర్ఎస్ అడ్డుకుంటుందని అన్నారు. తెలంగాణ రక్షణ కోసం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వీరోచిత పోరాటం చేస్తున్నారని పేర్కొన్నారు. నైనీ బొగ్గు గని దోపిడీని బీఆర్ఎస్ అడ్డుకుందని తెలిపారు. దీంతో కేటీఆర్, హరీశ్‌రావు, ఎమ్మెల్యేలపై కాంగ్రెస్ సర్కార్ అక్రమ కేసులు పెడుతుందని అన్నారు. ఫార్ములా ఈ కేసు, ఫోన్ ట్యాపింగ్ కేసులు పెట్టారని అన్నారు. ప్రజల దృష్టిని మరల్చేందుకు కేసులతో వేధిస్తున్నారని తెలిపారు. కేటీఆర్‌కు సంబంధం లేని కేసులో విచారణకు పిలిచారని అన్నారు. కేటీఆర్‌ను విచారణకు పిలవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

# మరోమారు ఔదార్యం చాటుకున్న కెసిఆర్

**మెడిసిన్ చదువుకోవడానికి విద్యార్థికి సాయం**

**గజ్వేల్,జనవరి23 :** మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు మరోసారి ఔదార్యాన్ని చాటారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, ఉద్యమకారుడు, ములుగు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కుసుమ జగదీశ్ కుటుంబానికి కేసీఆర్ అండగా నిలిచారు. పార్టీలో మొదటి నుంచి క్రియాశీలకంగా వ్యవహరించిన కుసుమ జగదీశ్ రెండేళ్ల క్రితం అనారోగ్యంతో కన్నుమూశారు. జగదీశ్ కుమార్తె సుకీర్తి మెడిసిన్ చదవడానికి ప్రయత్నిస్తున్న విషయం గురించి కేసీఆర్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్నారు. ఆమె మెడిసిన్ చదవడానికి అవసరమైన ఫీజు చెక్కును శుక్రవారం ఎర్రవెల్లి నివాసంలో సుకీర్తికి అందజేశారు. మంచిగా చదువుకోవాలని, ఆమె కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని సుకీర్తిని ఆశీర్వదించారు. సుకీర్తితో పాటు మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ , మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, ములుగు బీఆర్ఎస్ శ్రేణులు కేసీఆర్‌ను కలిశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పార్టీ కార్యకర్తల పట్ల చూపే ఆదరణకు ఈ సంఘటన ఒక నిదర్శనమని ఆ పార్టీ నేతలు తెలిపారు. కుసుమ జగదీశ్ కుటుంబానికి అధినేత అందించిన ఈ ఆర్థిక సహాయం ఆ కుటుంబంలో కొత్త వెలుగును నింపిందని బీఆర్ఎస్ నేతలు పేర్కొన్నారు.

# సీతక్క పర్యటనలో ఉద్రిక్తత

**కాంగ్రెస్, బిఆర్ఎస్ శ్రేణుల మధ్య తోపులాట**

**జనగామ,జనవరి23 :** జనగామలో పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్క పర్యటనలో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల సందర్భంగా.. కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య వాగ్వాదం, తోపులాట జరిగింది. పెంబర్తి క్రాస్ వద్ద చాకలి ఐలమ్మ, దొడ్డి కొమరయ్య, సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణలో ఇరు పార్టీల శ్రేణులు పాల్గొన్నారు. కొబ్బరికాయ కొట్టేందుకు బీఆర్ఎస్ నాయకులను ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి ఆహ్వానించారు. ఇది బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమం కాదని కాంగ్రెస్ నేతలు అభ్యంతరం తెలిపారు. ఈ క్రమంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య తీవ్ర తోపులాట జరిగింది. పల్లా గో బ్యాక్ అంటూ కాంగ్రెస్ నేతలు నినాదాలు చేశారు. రెండు పార్టీల శ్రేణులను పోలీసులు చెదరగొట్టారు.ఇరువర్గాల మధ్య వాగ్వాదం తీవ్ర స్థాయికి చేరడంతో కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతల మధ్య తీవ్ర తోపులాట చేసుకుంది. ఎమ్మెల్యే పల్లా గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు కాంగ్రెస్ నేతలు. అక్కడే ఉన్న పోలీసులు అడ్డుకొని ఇరువర్గాలను చెదరగొట్టారు.

# మదర్ డెయిరీ ఛైర్మన్ రాజీనామా

**నల్లగొండ,జనవరి23 :** నార్ముల్ మదర్ డెయిరీ ఛైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన మందడి ప్రభాకర్ రెడ్డి రెండు వారాలు తిరగకముందే తన పదవికి రాజీనామా చేశారు. నల్గండ-రంగారెడ్డి జిల్లాల పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం నార్ముల్ మదర్ డెయిరీకి ఛైర్మన్ గా పనిచేసిన మధుసూదన్ రెడ్డి రాజీనామా చేయడంతో ప్రభాకర్ రెడ్డి ఆ బాధ్యతలు చేపట్టారు. పాడి రైతుల పెండింగ్ బిల్లుల విషయంలో విభేదాల కారణంగానే ప్రభాకర్ రెడ్డి.. ఛైర్మన్, డైరెక్టర్ పదవులకు రాజీనామా చేసినట్టు తెలుస్తోంది. దీంతో తదుపరి ఛైర్మన్ ఎవరనే దానిపై ఉత్కంఠ నెలకొంది.

# జనగణనకు కేంద్రం రంగం సిద్ధం

## 33 ప్రశ్నలతో వివరాల సేకరణ

## గెజిట్ విడుదల చేసిన సర్కార్



**న్యూఢిల్లీ :** దేశ వ్యాప్తంగా జనగణనకు రంగం సిద్ధమైంది. రెండు దశల్లో జనగణన చేపట్టాలని ఇప్పటికే కేంద్రం ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. జనగణనలోనే కులగణన కూడా కేంద్రం చేపట్టనుంది. 2026 ఏప్రిల్ 1 నుంచి తొలిదశ జనగణన ప్రారంభం కానుంది. తొలిదశలో గృహ గణన కోసం కేంద్ర హోం శాఖ ప్రశ్నావళిని రూపొందించింది. 33 ప్రశ్నలతో మోదీ సర్కార్ గెజిట్ విడుదల చేసింది. ఇంటి వివరాలతో పాటు ఇంటర్‌నెట్, మొబైల్ ఫోన్లు, కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌ల వాడకం, వాహన వినియోగం వంటి వివరాలు కూడా సేకరించాలని ఆదేశించింది. కుటుంబంలో ఎవరెవరు ఏయే పని చేస్తున్నారో స్పష్టమైన వివరాలు సేకరించాల్సిదే కేంద్రం తేల్చి చెప్పింది. ఏ విధమైన మరుగుదొడ్డి ఉందో రికార్డుల్లో స్పష్టంగా చెప్పాలని గణన అధికారులకు కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. స్నానాల కోసం ఏ తరహా బాత్‌రూం ఉందో వివరాల్లో పొందుపరచాలని తెలపాలని వెల్లడించింది. వంట కోసం వాడుతున్న గ్యాస్ కనెక్షన్ వివరాలను కూడా అధికారులు సేకరించనున్నారు. ఇంటి యజమాని ఎస్సీ, ఎస్టీ, ఇతర ఏ వర్గానికి చెందిన వారో అనే వివరాలు తప్పక నమోదు చేయాల్సి ఉంటుంది.

# అమెరికా మరో సంచలన నిర్ణయం

## డబ్ల్యూహెచ్‌వో నుంచి వైదులుగుతున్నట్లు ప్రకటన



**వాషింగ్టన్ :** అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. అనేక విషయాల్లో దూకుడుగా వ్యవహరిస్తున్న ట్రంప్ సర్కార్ ఇప్పుడు ప్రపంచ ఆరోగ్య సంస్థ డబ్ల్యూహెచ్‌వోనుంచి అధికారికంగా వైదొలిగింది. రెండోసారి బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పలు సందర్భాల్లో ఆ సంస్థ నుంచి వైదొలుగుతామని హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా అగ్రరాజ్యం తన నిర్ణయాన్ని ప్రకటించడం గమనార్హం. కొవిడ్ మహమ్మారిని అదుపు చేయడంలో, సంస్కరణలను అమలుచేయడంలో డబ్ల్యూహెచ్‌వో విఫలమైందని అమెరికా ఆరోగ్య, మానవ సేవల విభాగం తెలిపింది. ఇకపై డబ్ల్యూహెచ్‌వోకు అమెరికా నుంచి వచ్చే అన్నిరకాల నిధులు నిలిపివేస్తున్నామని.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న దాని అన్ని కార్యాలయాల నుంచి యూఎస్ సిబ్బందిని వెనక్కి పిలిపించినట్లు వెల్లడించింది. ఈ సంస్థకు సంబంధించిన సాంకేతిక కమిటీలు, వర్కింగ్ గ్రూపుల నుంచి కూడా తప్పుకుంటున్నట్లు తెలిపింది. అయితే ఇకనుంచి పరిమిత పరిధి మేరకు డబ్ల్యూహెచ్‌వోతో కలిసి పనిచేయనున్నట్లు యూఎస్ ఆరోగ్యశాఖ అధికారులు వెల్లడించారు. అయితే డబ్ల్యూహెచ్‌వో నుంచి అగ్రరాజ్యం వైదొలిగే సమయానికి అమెరికా దానికి 260 మిలియన్ డాలర్ల (రూ.2,382 కోట్లు) బకాయిలను చెల్లించాల్సి ఉందని బ్లూమ్‌బెర్గ్ నివేదికలు వెల్లడించాయి. ఈ విషయంపై డబ్ల్యూహెచ్‌వో అధికారులు మాట్లాడుతూ.. సంస్థ నుంచి తప్పుకుంటున్నట్లు అమెరికా వెల్లడించగానే సరిపోదని.. సంస్థకు బకాయిపడిన 260 మిలియన్ డాలర్లను చెల్లించేవరకు డబ్ల్యూహెచ్‌వో నుంచి యూఎస్ ఉపసంహరణ పూర్తి కాదన్నారు. అయితే ప్రపంచ ఆరోగ్య సంస్థకు చెల్లించాల్సిన బకాయిలపై అమెరికా అధికారిక వర్గాలు స్పందిస్తూ.. సంస్థ నుంచి వైదొలగడానికి ముందు బకాయిలను పూర్తిగా చెల్లించాలనే చట్టబద్ధమైన నియమమేమీ లేదన్నారు. దీంతో ఇక్కడ ఘర్షణ తప్పేట్లు లేదు.

# మళ్లీ భగ్గుమన్న బంగారం ధరలు

## ఒక్కరోజులోనే ఐదవేలు పెరిగిన రేటు

**న్యూఢిల్లీ :** తగ్గినట్లే తగ్గిన బంగారం ధర మళ్లీ పెరిగింది. రోజురోజుకూ కొత్త గరిష్టాలకు ధరలు ఎగబాకుతున్నాయి. గ్రీన్‌లాండ్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వరం మారిన వేళ తగ్గుముఖం పట్టిన పసిడి ధర మళ్లీ పైకెగిసింది. డెన్మార్క్ అధీనంలోని ద్వీపాన్ని బలప్రయోగం ద్వారా స్వాధీనం చేసుకోబోమని ట్రంప్ ప్రకటించడంతో.. గురువారం బంగారంలో లాభాల స్వీకరణ కనిపించింది. అయితే, అది ఒక్క రోజుకే పరిమితమైంది. ఇరాన్ చుట్టూ అమెరికా బలగాలు మోహరించడంతో మరోసారి అంతర్జాతీయంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో సురక్షిత పెట్టుబడి సాధనంగా భావించి మదుపర్లు బంగారం వైపు పెట్టుబడులను మళ్లిస్తున్నారు. బంగారానికి పెరిగిన డిమాండ్ కారణంగా మళ్లీ దీని ధర పెరిగింది. అంతర్జాతీయ విపణిలో బంగారం ధర ఔన్సు 5 వేల డాలర్లకు చేరువైంది. ప్రస్తుతం 4,945 డాలర్ల వద్ద కొనసాగుతోంది. దీన్ని అనుసరించి దేశీయంగా బంగారం ధరలు మళ్లీ పెరిగాయి. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల మేలిమి పసిడి రూ.1,59,954 పలుకుతోంది. గురువారంతో పోలిస్తే ఒక్క రోజులోనే పసిడి రూ.5వేలు పెరిగింది. 22 క్యారెట్ల బంగారం ధర రూ.1.41 లక్షలుగా ఉంది. మరోవైపు అంతర్జాతీయ మార్కెట్‌లో వెండి ఔన్సు 98 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. హైదరాబాద్‌లో కిలో వెండి రూ.3.25 లక్షలుగా ఉందని బులియన్ వర్గాలు పేర్కొంటున్నాయి.

# కొత్త రైళ్లకు ప్రధాని పచ్చజెండా

**తెలుగు రాష్ట్రాలకు మరో సర్వీస్**

**కేరళలో మూడు అమృత్ భారత్, ఒక ప్యాసింజర్ రైలును ప్రారంభించిన ప్రధాని**

**తిరువనంతపురం నుంచి తెలంగాణలోని చర్లపల్లికి కొత్త అమృత్ భారత్ సర్వీసు**

**నాన్-ఏసీ కోచ్‌లలోనూ సీసీటీవీ, చార్జింగ్ సాకెట్ల వంటి మెరుగైన సౌకర్యాలు**

**సామాన్యులకు తక్కువ ధరలో సౌకర్యవంతమైన ప్రయాణం లక్ష్యంగా ఈ రైళ్లు**

**ఈ కొత్త రైళ్ల నిర్వహణ బాధ్యతలను చూడనున్న దక్షిణ రైల్వే**




**తిరువనంతపురం :** ప్రధాని నరేంద్ర మోదీ కేరళలో కొత్త రైల్వే సేవలకు ఈరోజు పచ్చజెండా ఊపారు. తిరువనంతపురం నుంచి మూడు కొత్త అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లతో పాటు ఒక ప్యాసింజర్ రైలును ఆయన ప్రారంభించారు. దేశంలో రైల్వే కనెక్టివిటీని ఆధునికీకరించే ప్రయత్నాల్లో భాగంగా ఈ కొత్త సర్వీసులను అందుబాటులోకి తెచ్చారు. కొత్తగా ప్రారంభించిన వాటిలో తిరువనంతపురం-చర్లపల్లి, నాగర్‌కోయిల్-మంగళూరు, తిరువనంతపురం-తాంబరం అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌లు ఉన్నాయి. వీటితో పాటు త్రిస్సూర్-గురువాయూర్ మధ్య కొత్త ప్యాసింజర్ రైలును కూడా ప్రారంభించారు. ప్రారంభోత్సవం అనంతరం ఈ రైళ్లు తమ గమ్యస్థానాలకు బయలుదేరాయి. ఈ నాలుగు సర్వీసులను దక్షిణ రైల్వే నిర్వహించనుంది. తిరువనంతపురం-చర్లపల్లి అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలను కలుపుతూ ప్రయాణిస్తుంది. ఇది తెలుగు రాష్ట్రాల ప్రయాణికులకు ఎంతగానో ప్రయోజనం చేకూర్చనుంది. అలాగే, తిరువనంతపురం-తాంబరం రైలు తమిళనాడులోని పారిశ్రామిక, విద్యా కేంద్రాలకు అనుసంధానంగా ఉంటుంది. అమృత్ భారత్ రైళ్లను సామాన్యులకు తక్కువ ధరలో మెరుగైన సౌకర్యాలు అందించేలా రూపొందించారు. ఇవి నాన్-ఏసీ రైళ్లు అయినప్పటికీ, వీటిలో ప్రయాణికుల భద్రత కోసం ప్రతి కోచ్‌లో సీసీటీవీ కెమెరాలు, ప్రతి సీటుకు ఫోన్ చార్జర్ సాకెట్, బాటిల్ హోల్డర్ వంటి వసతులు కల్పించారు. కోచ్‌లు విశాలంగా, సౌకర్యవంతంగా ఉన్నాయని ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేశారు. సంప్రదాయ రైళ్లకు, ప్రీమియం రైళ్లకు మధ్య అంతరాన్ని తగ్గించి, తక్కువ ఛార్జీలతో మెరుగైన ప్రయాణ అనుభూతిని అందించడమే ఈ రైళ్ల లక్ష్యమని రైల్వే అధికారులు తెలిపారు.

## నేతాజీకి ప్రధాని మోడీ ఘన నివాళి

**ధైర్యసాహసాలకు నేతాజీ నిదర్శనమని వ్యాఖ్య**

స్వాతంత్ర్య సమర యోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతిని పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం నివాళులు అర్పించారు. భయమెరుగని నాయకత్వానికి, అచంచల దేశభక్తికి నేతాజీ ప్రతీక అని కొనియాడారు. ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ధైర్యసాహసాలు, పట్టుదలకు నేతాజీ సుభాష్ చంద్రబోస్ ప్రతీక అని, దేశానికి ఆయన సేవలు అనితరసాధ్యమని ప్రధాని మోదీ ప్రశంసించారు. ఆయన జయంతిని యావత్ దేశం పరాక్రమ్ దివస్‌గా జరుపుకుంటోందని అన్నారు. అచంచల దేశభక్తికి, భయమే తెలియని నాయకత్వ పటిమకు అసలైన ప్రతీకగా నిలిచే నేతాజీ రాబోయే తరాలకు స్ఫూర్తిగా నిలుస్తారని కొనియాడారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పరాక్రమ్ దివస్‌గా కేంద్ర ప్రభుత్వం 2021లో ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ మరుసటి ఏడాది కేంద్ర ప్రభుత్వం న్యూఢిల్లీలోని ఇండియా గేట్ వద్ద నేతాజీ విగ్రహాన్ని కూడా ఆవిష్కరించింది. ఇక 2023లో అండమాన్, నికోబార్ దీవ సముదాయంలోని 21 ద్వీపాలకు పరమ్ వీర్ చక్ర అవార్డు గ్రహీతల పేర్లను ఖరారు చేసింది. ఇదిలావుంటే దశవ్యాప్తంగా నేతాజీకి ప్రజలు నివాళి అర్పించారు.

ఆ మహానుభావుడి ధైర్యసాహసాలను గుర్తు చేసుకున్నారు. ఇకపోతే బ్రెజిల్ అధ్యక్షుడు లుల డ సిల్వాకు స్వాగతం పలకడానికి ఎదురు చూస్తున్నానని ప్రధాని మోదీ పేర్కొన్నారు. వచ్చే నెలలో లుల భారత్‌లో పర్యటించనున్న నేపథ్యంలో మోదీ ఆయనతో మాట్లాడారు. రెండు దేశాల మధ్య ఉన్న సంబంధాలపై ముచ్చటించారు. ఇరు దేశాల మధ్య ఉన్న వ్యూహాత్మక భాగస్వామ్యం సుదృఢంగా సాగుతోందని, వచ్చే ఏడాది నూతన శిఖరాలను అధిరోహిస్తుందంటూ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. రెండు దేశాలూ ట్రంప్ టారిఫ్‌ల బారిన పడడంతో ఈ పర్యటనకు ప్రాధాన్యం ఏర్పడింది.

# ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో ఎంపీ మిథున్ రెడ్డి విచారణ

## హైదరాబాద్‌లో 7 గంటల పాటు ప్రశ్నించిన ఈడీ అధికారులు

హైదరాబాద్ : ఏపీ మద్యం కుంభకోణం (ఏపీ లిక్కర్ స్కామ్) కేసులో దర్యాప్తు మరింత వేగవంతమైంది. ఈ కేసులో భాగంగా వైసీపీ రాజంపేట ఎంపీ పి.వి. మిథున్ రెడ్డి శుక్రవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణకు హాజరయ్యారు. హైదరాబాద్‌లోని ఈడీ జోనల్ కార్యాలయంలో ఆయనను అధికారులు సుమారు ఏడు గంటల పాటు సుదీర్ఘంగా ప్రశ్నించి, కీలక వాంగ్మూలాన్ని నమోదు చేసుకున్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో (2019-2024) మద్యం విధానంలో చోటుచేసుకున్న అక్రమాలు, నిధుల మళ్లింపు ఆరోపణలపై ఈడీ మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా గతంలోనే మిథున్ రెడ్డికి సమన్లు జారీ అయ్యాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం ఆయన ఈడీ కార్యాలయానికి చేరుకున్నారు. మద్యం విధాన రూపకల్పన, డిస్టిలరీలతో సంబంధాలు, నిధుల లావాదేవీల వంటి పలు కీలక అంశాలపై అధికారులు ఆయనపై ప్రశ్నల వర్షం కురిపించినట్లు తెలుస్తోంది.

విచారణ ముగిసిన అనంతరం బయటకు వచ్చిన మిథున్ రెడ్డి మీడియాతో మాట్లాడేందుకు నిరాకరించారు. ఈ కేసుకు సంబంధించి కోర్టు ఆదేశాలు ఉన్నందున తాను ఎలాంటి వివరాలు వెల్లడించలేనని స్పష్టం చేసి, అక్కడి నుంచి నేరుగా తన నివాసానికి వెళ్లిపోయారు. గతంలో ఏపీ పోలీస్ సిట్ ఇదే కేసులో మిథున్ రెడ్డిని ఏ5 నిందితుడిగా చేర్చి అరెస్టు చేసింది. ప్రస్తుతం ఆయన బెయిల్‌పై ఉన్నారు. ఈ కేసులో రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డిని గురువారం దాదాపు ఏడు గంటల పాటు విచారించిన మరుసటి రోజే మిథున్ రెడ్డిని విచారించడం ప్రాధాన్యత సంతరించుకుంది. విజయసాయి రెడ్డి వాంగ్మూలం ఆధారంగా లభించిన సమాచారంతోనే ఈడీ దర్యాప్తును ముందుకు తీసుకెళుతున్నట్లు తెలుస్తోంది. ఈ వరుస విచారణలతో కేసులో మరిన్ని కీలక వాస్తవాలు వెలుగులోకి వస్తాయని, మరికొందరు ప్రముఖులకు కూడా సమన్లు జారీ చేసే అవకాశం ఉందని దర్యాప్తు వర్గాలు భావిస్తున్నాయి.

# అమెరికా ఇమ్మిగ్రేషన్ అధికారుల అతి

## ఐదేళ్ల చిన్నారిని అదుపులోకి తీసుకుని తరలింపు

**వాషింగ్టన్ :** మిన్నెసోటాలో అమెరికా ఇమ్మిగ్రేషన్ అధికారులు ఐదేళ్ల చిన్నారిని అదుపులోకి తీసుకున్నారు. ప్రీ-స్కూల్ నుండి ఇంటికి వెళుతున్న బాలుడిని అతని తండ్రితో పాటు ఫెడరల్ ఏజెంట్లు అదుపులోకి తీసుకుని టెక్సాస్‌లోని నిర్బంధ కేంద్రానికి తరలించినట్లు పాఠశాల యాజమాన్యం, న్యాయవాది తెలిపారు. ఈ బాలుడు ఇటీవల మిన్నియాపాలిస్ శివారు ప్రాంతం నుండి ఇమ్మిగ్రేషన్ అధికారులు అదుపులోకి తీసుకున్న నాలుగవ చిన్నారి కావడం గమనార్హం. ≑ాలుడి పేరు లియామ్ కొనేజో రామోస్ అని, మంగళవారం మధ్యాహ్నం కారు నుండి ఫెడరల్ ఏజెంట్లు చిన్నారిని తీసుకువెళ్లారని కొలంబియా హైట్స్ పబ్లిక్ స్కూల్స్ సూపరింటెండెంట్ జెనా స్టెన్విక్ మీడియాకి తెలిపారు. వలసదారులపై చర్యల కోసం చిన్నారులను ఎరగా వాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2024లో బాలుని కుటుంబం అమెరికాకు వలస వచ్చిందని, బహిష్కరణకు సంబంధించి ఎటువంటి ఉత్తర్వులు జారీ కాలేదని తెలిపారు. ఐదేళ్ల పిల్లాడిని ఎందుకు అదుపులోకి తీసుకున్నారని ఆమె ప్రశ్నించారు. బాలుడిని హింసాత్మకంగా నేరస్థుడిగా చేర్చనున్నారా అని అధికారులను నిలదీశారు. ≑న్నారిని లక్ష్యంగా చేసుకోలేదని ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఒక ప్రకటనలో తెలిపింది. పిల్లవాడి తండ్రి ఆడ్రియన్ అలెగ్జాండర్ కోనెజో అరియాస్‌ను అరెస్ట్ చేసినట్లు ఆమె తెలిపారు. ఈ అంశంపై అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్ గురువారం మిన్నియాపాలిస్ నేతలతో మాట్లాడినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. భయంకరమైన కథ విన్నానని, ఆ బాలుడిని అరెస్ట్ చేయకుండా నిర్బంధించారని తరువాత తెలుసుకున్నానని చెప్పారని అన్నారు. మిన్నెసోటా సమాఖ్య వలసదాడులకు ప్రధాన కేంద్రంగా నిలిచింది. గత ఆరువారాల్లోఈ ప్రాంతం నుండి సుసమారు 3,000మందిని యుఎస్‌కస్టమ్స్, బోర్డర్ ప్రొటెక్షన్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు.

# గణతంత్ర దినోత్సవ వేళ బాంబు బెదిరింపులు

## యూపి, గుజరాత్‌లో స్కూళ్లకు బెదిరింపు కాల్స్



**న్యూఢిల్లీ :** గణతంత్ర దినోత్సవానికి ముందు దేశ వ్యాప్తంగా భద్రతా దళాలు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఉత్తర్ ప్రదేశ్ నొయిడాలోని శివనాడార్ పాఠశాల సహా గుజరాత్ అహ్మదాబాద్‌లోని సెయింట్ కబీర్, సెయింట్ జేవియార్ పాఠశాలలకు బాంబు బెదిరింపు కాల్స్, మెయిల్స్ వచ్చాయి. ఈ విషయమై వెంటనే అప్రమత్తమైన అధికారులు.. ముమ్మర తనిఖీలు చేపట్టారు. పాఠశాల నిర్వాహకులు, తల్లిదండ్రులకు సమాచారం అందించడంతో పాటు సెలవు ప్రకటించి విద్యార్థులను ఇంటికి పంపించారు. పాఠశాలల్లో బాంబ్, డాగ్ స్క్వాడ్‌లు క్షుణ్ణంగా గాలింపు చర్యలు చేపట్టాయి. అయితే ప్రాథమిక తనిఖీల అనంతరం ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లభించలేదని అధికారులు తెలిపారు. ఇటీవల ఇలాంటి బెదిరింపు కాల్స్ ఎక్కువ అవుతున్నాయని, సంఘ విద్రోహులు సహా కొంతమంది ఆకతాయిలే ఇలాంటి కాల్స్ చేసి బెదిరిస్తున్నారన్నారు. సదరు బెదిరింపు కాల్, ఇ-మెయిల్ ఎక్కడ నుంచి వచ్చాయన్న విషయాన్ని తెలుసుకునే దిశగా ఐటీ అధికారులు దర్యాప్తు సాగిస్తున్నారు.

# గాయకుడు పలాష్ ముచ్చల్‌పై చీటింగ్ కేసు

## సినిమా పేరుతో 40 లక్షలు వసూలు చేసినట్లు ఫిర్యాదు

**ముంబై :** ప్రముఖ సంగీత దర్శకుడు, గాయకుడు పలాష్ ముచ్చల్ తాజాగా వివాదంలో చిక్కుకున్నాడు. సినిమా రంగంలో పెట్టుబడుల పేరుతో మోసం చేశాడంటూ అతడిపై మహారాష్ట్రలో తాజాగా ఫిర్యాదు నమోదైంది. సాంగ్లీ జిల్లాకు చెందిన సినీ ఫైనాన్షియర్, నటుడు వైభవ్ మానే పలాష్ తన వద్ద నుంచి సుమారు రూ. 40 లక్షలు వసూలు చేసి మోసం చేశారని పోలీసులను ఆశ్రయించారు. టీమిండియా మహిళా క్రికెటర్ స్మృతి మంధాన తండ్రి ద్వారా వీరికి పరిచయం ఏర్పడగా, 'నజరియా' అనే సినిమా నిర్మాణం కోసం పెట్టుబడి పెడితే భారీ లాభాలు ఇస్తానని, అలాగే సినిమాలో పాత్ర కూడా ఇస్తానని పలాష్ హామీ ఇచ్చినట్లు బాధితుడు పేర్కొన్నారు. పలాష్ మాటలను నమ్మి ఆన్‌లైన్ ద్వారా రూ. 40 లక్షలు చెల్లించినప్పటికీ, సినిమా నిర్మాణం పూర్తి చేయకుండా, డబ్బు తిరిగి ఇవ్వకుండా ఫోన్ నంబర్‌ను బ్లాక్ చేశారని వైభవ్ తన ఫిర్యాదులో ఆరోపించారు. ప్రస్తుతం సాంగ్లీ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసులు ఈ వ్యవహారంపై ప్రాథమిక విచారణ జరుపుతున్నారు. పలాష్ ముచ్చల్, స్మృతి మంధానల వివాహం ఇటీవలే రద్దు అయిందన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఈ చీటింగ్ కేసు బయటకు రావడం తీవ్ర సంచలనంగా మారింది.

# టీమిండియా సూపర్ విక్టరీ

**కివీస్ బౌలర్లను ఉతికారేశారు!**

**న్యూజిలాండ్‌తో రెండో టీ20లో భారత్ 7 వికెట్ల తేడాతో విజయం**

**209 పరుగుల భారీ లక్ష్యాన్ని 15.2 ఓవర్లలోనే ఛేదించిన టీమిండియా**

**విధ్వంసకర ఇన్నింగ్స్‌లు ఆడిన ఇషాన్ కిషన్ (76), సూర్యకుమార్ (82లి)**

**ఈ విజయంతో టీ20 సిరీస్‌లో టీమిండియా 2-0తో ఆధిక్యం**

**తొలుత కివీస్ 208 పరుగులు.. కెప్టెన్ శాంట్నర్ మెరుపు ఇన్నింగ్స్**







న్యూజిలాండ్‌తో జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో టీమిండియా అద్భుతమైన విజయాన్ని నమోదు చేసింది. రాయ్‌పూర్‌లోని షహీద్ వీర్ నారాయణ్ సింగ్ అంతర్జాతీయ స్టేడియంలో జరిగిన ఈ పోరులో కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (82లి), వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ (76) సృష్టించిన విధ్వంసానికి కివీస్ బౌలర్లు చేతులెత్తేశారు. ప్రత్యర్థి నిర్దేశించిన 209 పరుగుల భారీ లక్ష్యాన్ని భారత్ కేవలం 15.2 ఓవర్లలో 3 వికెట్లు మాత్రమే కోల్పోయి ఛేదించింది. ఈ గెలుపుతో 5 మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 2-0తో ఆధిక్యంలోకి వెళ్లింది. అనంతరం 209 పరుగుల భారీ లక్ష్య ఛేదనకు దిగిన భారత్‌కు ఆరంభంలోనే గట్టి ఎదురుదెబ్బ తగిలింది. సంజూ శాంసన్ (6), అభిషేక్ శర్మ (0) కేవలం 6 పరుగులకే పెవిలియన్ చేరడంతో జట్టు కష్టాల్లో పడింది. ఈ క్లిష్ట పరిస్థితుల్లో క్రీజులోకి వచ్చిన కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, ఇషాన్ కిషన్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. ముఖ్యంగా ఇషాన్ కిషన్ తనదైన శైలిలో బౌండరీలు, సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. కేవలం 32 బంతుల్లోనే 11 ఫోర్లు, 4 సిక్సర్ల సహాయంతో 76 పరుగులు చేసి ఔటయ్యాడు. ఈ ఇద్దరూ మూడో వికెట్‌కు 122 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పి భారత విజయాన్ని ఖాయం చేశారు.

ఇషాన్ నిష్క్రమణ తర్వాత క్రీజులోకి వచ్చిన శివమ్ దూబే (18 బంతుల్లో 36 నాటౌట్; 1 ఫోర్, 3 సిక్సులు) కూడా దూకుడుగా ఆడటంతో భారత్ మరో 28 బంతులు మిగిలి ఉండగానే సునాయాసంగా విజయాన్ని అందుకుంది. చివరి వరకు క్రీజులో నిలిచిన కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ 37 బంతుల్లో 9 ఫోర్లు, 4 సిక్సర్లతో 82 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. కివీస్ బౌలర్లలో మ్యాట్ హెన్రీ, జాకబ్ డఫ్ఫీ, ఇష్ సోధీ తలో వికెట్ దక్కించుకున్నారు.

అంతకుముందు, ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 208 పరుగుల భారీ స్కోరు సాధించింది. కివీస్ ఇన్నింగ్స్‌లో రచిన్ రవీంద్ర (26 బంతుల్లో 44; 2 ఫోర్లు, 4 సిక్సులు) టాప్ స్కోరర్‌గా నిలవగా, ఆఖర్లో కెప్టెన్ మిచెల్ శాంట్నర్ (27 బంతుల్లో 47 నాటౌట్; 6 ఫోర్లు, 1 సిక్స్) మెరుపు ఇన్నింగ్స్‌తో జట్టు స్కోరును 200 పరుగులు దాటించాడు. భారత బౌలర్లలో కుల్దీప్ యాదవ్ 35 పరుగులిచ్చి 2 వికెట్లతో రాణించగా, హార్దిక్ పాండ్యా, హర్షిత్ రాణా, వరుణ్ చక్రవర్తి, శివమ్ దూబే తలో వికెట్ పడగొట్టారు.

# కరీంనగర్‌లో విస్తృత పర్యటన..

**ప్రచారం, అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాలు.. ప్రజల మధ్యే రాజకీయాలు : గంగుల కమలాకర్**





కరీంనగర్, జనతా న్యూస్ : మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ శుక్రవారం కరీంనగర్ నగరంలో విస్తృతంగా పర్యటిస్తూ రాజకీయ, అభివృద్ధి, ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వివిధ డివిజన్లలో ప్రజలతో ప్రత్యక్షంగా కలుసుకుంటూ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారం నిర్వహించడంతో పాటు, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. నగరమంతా బీఆర్ఎస్ కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపేలా ఆయన పర్యటన కొనసాగింది.

### 28వ డివిజన్ -- బీఆర్ఎస్‌అభ్యర్థికి మద్దతుగా ప్రచారం

కరీంనగర్ నగరంలోని 28వ డివిజన్‌లో స్థానిక బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కుర్ర తిరుపతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో గంగుల కమలాకర్ పాల్గొన్నారు. రానున్న నగరపాలక సంస్థ ఎన్నికల్లో బీఆరఎస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజల వద్దకు వచ్చే పార్టీలను గుర్తించాలన్నారు. తెలంగాణ అభివృద్ధిలో కాంగ్రెస్, బీజేపీ పార్టీల పాత్ర శూన్యమని విమర్శించారు. బీఆరఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలోనే కరీంనగర్ నగరం అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. ఒకప్పుడు జీగేలు మన్న కేబుల్ బ్రిడ్జి ఇప్పుడు వెలవెల పోతున్న పరిస్థితిని ప్రస్తావిస్తూ, అభివృద్ధి చేసిన వారిని మర్చిపోకుండా బీఆర్ఎస్‌కు మద్దతివ్వాలని ప్రజలకు పిలుపునిచ్చారు. వసంత పంచమి రోజునే 28వ డివిజన్ నుంచే ప్రచారాన్ని ప్రారంభించడం విశేషమని తెలిపారు.

### 18వ, 19వ డివిజన్లు -- దర్శనం, శంకుస్థాపనలు, సమస్యలపై పోరాట హెచ్చరిక

18వ డివిజన్ రేకుర్తిలోని సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన గంగుల కమలాకర్, అనంతరం కోటి 60 లక్షల ఏడీఎఫ్ నిధులతో రేకుర్తి ప్రధాన రోడ్డు నుంచి లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు రోడ్డు నిర్మాణం, డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. పెద్దమ్మ తల్లి దేవాలయాన్ని కూడా దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రేకుర్తిలో జరిగే సమ్మక్క సారక్క జాతర ఉత్తర తెలంగాణలోనే మేడారం తర్వాత అత్యంత వైభవంగా జరిగే ఉత్సవమని పేర్కొన్నారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వానికి సూచించారు.

అదేవిధంగా రేకుర్తి భూముల నిషేధిత జాబితా అంశంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. తరతరాలుగా వారసత్వంగా వచ్చిన భూములను అమ్ముకునే హక్కు కూడా లేకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. ఈ సమస్య ఎన్నికలలోపు పరిష్కారం కాకపోతే, రేకుర్తి భూ బాధితులతో కలిసి హైదరాబాద్ సెక్రటేరియట్ వరకు పాదయాత్ర చేసి సీఎం ను కలుస్తామని హెచ్చరించారు. ఇది రాజకీయ అంశం కాదని, ప్రజల జీవన సమస్య అని పేర్కొన్నారు.

### 21వ డివిజన్ -- 'దత్తత తీసుకుంటా'

21వ డివిజన్‌లోని శ్రీ విజయ దుర్గ కాలనీవాసులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న గంగుల కమలాకర్, ఈ డివిజన్‌ను తాను దత్తత తీసుకుంటానని ప్రకటించారు. కరీంనగర్ నగరంలోనే అత్యంత సుందరమైన డివిజన్‌గా తీర్చిదిద్దుతానని ప్రజలకు హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే డివిజన్‌లో సీసీ రోడ్లు, మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేశామని గుర్తుచేశారు. రానున్న నగరపాలక ఎన్నికల్లో బీఆరఎస్ అభ్యర్థిని గెలిపిస్తే, అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని పేర్కొన్నారు. అక్కడికక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేయించారు.

### గోవింద భవన్ హోటల్ ప్రారంభం

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కమాన్ సర్కిల్ వద్ద నూతనంగా ఏర్పాటైన గోవింద భవన్ హోటల్‌ను గంగుల కమలాకర్ ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి హోటల్‌ను ప్రారంభించారు. ప్రజలకు నాణ్యమైన ఆహార పదార్థాలు అందించాలని హోటల్ యాజమాన్యానికి సూచించారు.

### సమ్మక్క సారక్క జాతర పోస్టర్ ఆవిష్కరణ

చింతకుంటలో నిర్వహించనున్న సమ్మక్క సారలమ్మ జాతర ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్లను గంగుల కమలాకర్ ఆవిష్కరించారు. జాతర నిర్వహణకు అవసరమైన విద్యుత్, మంచినీటి వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. కమ్యూనిటీ హాల్ పూర్తి చేయడానికి నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. బీఆరఎస్ పార్టీ ప్రజల మధ్యే ఉండే పార్టీ అని, అభివృద్ధి చేసిన పార్టీ కూడా బీఆరఎస్ పార్టీయేనని స్పష్టం చేశారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు మరోసారి బీఆర్ఎస్‌కే అవకాశం ఇస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ అన్ని కార్యక్రమాల్లో బీఆరఎస్ నగర శాఖ నాయకులు, స్థానిక డివిజన్ అభ్యర్థులు, మాజీ కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భారత్‌కు రాకపోతే బంగ్లాదేశ్‌కు రూ.240 కోట్ల నష్టం!



భారత్ వేదికగా జరిగే ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో పాల్గొనబోమని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు(బీసీబీ)స్పష్టం చేసింది. తమ మ్యాచ్‌లను శ్రీలంకకు తరలించాలని లేదంటే టోర్నీ నుంచి తప్పుకుంటామని తేల్చేసింది. భద్రత కారణాల దృష్ట్యా తమ జట్టును భారత్‌కు పంపే ప్రసక్తే లేదని బీసీబీ ప్రకటించింది. దాంతో బంగ్లాదేశ్ స్థానంలో స్కాట్లాండ్ బరిలోకి దిగేందుకు మార్గం సుగుమమైంది. త్వరలోనే ఈ వ్యవహారంపై ఐసీసీ అధికారిక ప్రకటన చేయనుంది. బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు అనాలోచిత నిర్ణయంతో ఆ దేశ క్రికెట్ మనుగడనే ప్రశ్నార్థకంగా మారింది. బంగ్లాదేశ్ ప్రభుత్వ ఒత్తిడితో తీసుకున్న ఈ నిర్ణయంతో బీసీబీకి భారీ ఆర్థిక నష్టం వాటిల్లనుంది. ఐసీసీ టీ20 ప్రపంచకప్ నుంచి బంగ్లాదేశ్ తప్పుకుంటే ఆ దేశ బోర్డు రూ. 240 కోట్ల వరకు నష్టపోయే అవకాశం ఉంది. బంగ్లాదేశ్ కరెన్సీలో ఇది దాదాపు రూ.325 కోట్లతో సమానం. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ఐసీసీ సభ్య దేశాలకు ఏటా ఇచ్చే ఆదాయ వాటాలో బంగ్లాదేశ్‌కు రావాల్సిన మొత్తాన్ని నిలిపేసే అవకాశాలు ఉన్నాయి. ఇది ఆదేశ క్రికెట్ బోర్డును స్తంభింపజేసే ప్రమాదం ఉంది.ఐసీసీ నుంచి రావాల్సిన బ్రాడ్ కాస్టింగ్ ఆదాయంలోని వాటాతో పాటు మొత్తం 60 శాతం ఆదాయాన్ని కోల్పోనుంది. ప్రపంచకప్ వంటి పెద్ద టోర్నీలను బహిష్కరిస్తే ఆ జట్టు స్పాన్సర్లు కూడా తప్పుకోనున్నారు. ఇది ఆ దేశ క్రికెట్ బోర్డు ఆర్థిక స్థితిని దెబ్బతీయనుంది.బంగ్లాదేశ్ తాజా నిర్ణయంతో ఆగస్ట్, సెప్టెంబర్‌లో భారత్‌తో జరగాల్సిన ద్వైపాక్షిక సిరీస్ కూడా రద్దు కానుంది. ఈ సిరీస్ ద్వారా బీసీబీకి బ్రాడ్ కాస్టింగ్ రైట్స్ ద్వారా భారీ ఆదాయం సమకూరే అవకాశం ఉండేది. ఇతర జట్లతో 10 మ్యాచ్‌లు ఆడటం ద్వారా వచ్చే ఆదాయం భారత్‌తో జరిగే ఒక సిరీస్‌లోనే లభిస్తుంది. ఇప్పుడు అది కూడా బంగ్లా క్రికెట్ బోర్డు కోల్పోనుంది. బంగ్లాదేశ్ ప్రభుత్వ క్రీడా సలహాదారుడు ఆసిఫ్ నస్రుల్ భారత్‌కు వెళ్లే ప్రసక్తే లేదని స్పష్టం చేశాడు. ఈ విషయమై మాజీ క్రికెటర్లు అతన్ని కలిసినా ప్రయోజనం లేకపోయింది. సీనియర్ ఆటగా÷-లళెవరూ ఈ వ్యవహారంపై మాట్లాడటం లేదు. ముఖ్యంగా తమీమ్ ఇక్బాల్ వంటి గొప్ప ఆటగాళ్లకే గౌరవం దక్కని పరిస్థితుల్లో ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా మాట్లాడటం సరికాదని వారు భావిస్తున్నారు. ప్రపంచకప్ ఆడకపోయినా.. ఆటగాళ్లకు మ్యాచ్ ఫీజులు అందజేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. కానీ అంతర్జాతీయ స్థాయిలో ఆడే ఆటగాళ్లకు డబ్బు ఒక్కటే లక్ష్యం కాదు. ప్రపంచ వేదికపై తమ నైపుణ్యాలను నిరూపించుకోవడమే ముఖ్యం. ఈ క్రమంలోనే ప్రభుత్వ నిర్ణయంపై బంగ్లా ఆటగాళ్లు అసంతృప్తిగా ఉన్నారు. రాజకీయ కారణాలతో బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు తీసుకున్న నిర్ణయం .. ఆ దేశ క్రికెట్‌ను చాలా ఏళ్ల పాటు వెనక్కి నెట్టివేస్తుందని క్రికెట్ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

## బంగ్లాదేశ్ విషయంలో జై షా సంప్రదింపులు

2026 పురుషుల టీ20 ప్రపంచ కప్ కోసం బంగ్లాదేశ్ జట్టు భారత్‌లో పర్యటించకుంటే అంతర్జాతీయ క్రికెట్ మండలి చైర్మన్ జై షా కఠిన చర్యలు తీసుకునే ఆలోచనలో ఉన్నారని ఐసీసీ వర్గాలు తెలిపాయి. ఈ అంశంపై తుది నిర్ణయం తీసుకునే విషయంపై ఐసీసీ చైర్మన్ దుబాయ్ వేదికగా సంప్రదింపులు జరుపుతున్నట్లు వివరించాయి. బంగ్లాలో హిందువులపై నేరాలు పెరిగిన వేళ బీసీసీఐ సూచనతో ఇటీవల బంగ్లా పేసర్ ముస్తాఫిజుర్ రెహమాన్?ను ఐపీఎల్ 2026 జట్టు నుంచి కేకేఆర్ తొలగించింది. అప్పటినుంచి భారత్?పై బీసీబీ అక్కసు పెంచుకుంది. తమ ఆటగాళ్లకు భద్రతాపరమైన సమస్యలు ఉన్నాయనీ టీ20 ప్రపంచకప్ మ్యాచ్?లను భారత్ వెలుపల శ్రీలంకలో నిర్వహించాలని కోరగా ఐసీసీ ఆ అభ్యర్థనను తిరస్కరించింది. భారత్?లో బంగ్లా జట్టు, మ్యాచ్ వేదికలకు బీసీబీ చెప్పినట్లు ఎలాంటి ముప్పు గుర్తించలేదని ఐసీసీ పేర్కొంది. ఐసిసి విజ్ఞప్తిని తిరస్కరించిన తర్వాత స్పందించిన బీసిబీ చీఫ్ అమీనుల్ ఇస్లాం భారత్?లో ఆడలేమని మరోసారి తేల్చిచెప్పారు. ఈ నేపథ్యంలో ఐసీసీ చీఫ్ జైషా నిర్ణయం ఏ నిర్ణయం తీసుకుంటారోన్న ఆసక్తి సర్వత్రా నెలకొంది.

# మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం ఖాయం

**అమలు కాని హామీలపై కాంగ్రెస్‌పై ప్రజాగ్రహం**

**కక్షసాధింపు చర్యలకు దిగుతున్న ప్రభుత్వం**

**మంత్రి పొన్నం స్వార్థ రాజకీయాలు మానుకోవాలి**

**ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలి**

**మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్**





హుస్నాబాద్, జనత న్యూస్: రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఘోర పరాభవం తప్పదని, ప్రజలు బీఆరఎస్ పార్టీకి పట్టం కట్టడం తథ్యమని మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు. శుక్రవారం హుస్నాబాద్ పట్టణంలోని ప్రధాన రహదారిపై నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన ఇంటింటికీ వెళ్లి 'కాంగ్రెస్ బాకీ కార్డుల'ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోందని ఆయన పేర్కొన్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడిన ఆయన.. అధికారంలోకి రాకముందు అలవిగాని హామీలు ఇచ్చి, ఇప్పుడు వాటిని అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. హామీల అమలుపై ప్రశ్నిస్తుంటే ప్రజాగ్రహాన్ని తట్టుకోలేక ముఖ్యమంత్రి నుంచి మంత్రుల వరకు అందరూ అసభ్య పదజాలంతో విమర్శలు చేయడం శోచనీయమన్నారు.

బీఆరఎస్ పార్టీ ఎదుగుదలను ఓర్వలేక కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు దిగుతోందని సతీష్ కుమార్ విమర్శించారు. ఇందులో భాగంగానే పార్టీ అగ్రనేతలు కేటీఆర్, హరీష్ రావులకు నోటీసులు పంపిస్తోందని, ఇటువంటి బెదిరింపులకు బీఆరఎస్ శ్రేణులు భయపడవని స్పష్టం చేశారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో మంత్రి పొన్నం ప్రభాకర్ తన స్వార్థ రాజకీయాల కోసం మండలాల విభజనకు ప్రయత్నిస్తున్నారని, ఇది ఆయన వ్యక్తిగత ప్రయోజనాల కోసమేనని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల్లో ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను గ్యారంటీలపై నిలదీయాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్ని కుట్రలు చేసినా హుస్నాబాద్‌లో గులాబీ జెండా ఎగరడం ఖాయమని, పార్టీ కేడర్ అంతా ఐక్యంగా పనిచేసి విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓదెల మల్లన్న క్షేత్ర అభివృద్ధికి విరాళాలు



చిగురుమామిడి, జనత న్యూస్: మండలంలోని ఉల్లంపల్లి,బోమ్మనపల్లి శివారులోని ప్రసిద్ధ శ్రీ హరిహర ఓదెల మల్లన్న దేవస్థాన అభివృద్ధికి దాతలు విరాళాలు అందజేశారు. ఉల్లంపల్లికి చెందిన ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు జనవేణి రమేష్ ముదిరాజ్ రూ. 3 లక్షల వ్యయంతో ఆలయం చుట్టూ గ్రిల్స్, ప్రధాన ముఖద్వారానికి ఛానల్ గేట్లను ఏర్పాటు చేయించారు. అదేవిధంగా, కీర్తిశేషులు గొర్ల పరమేశ్వర్ యాదవ్ జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు రూ. లక్ష వ్యయంతో ఆలయ కమాన్ వరకు వీధి దీపాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దాతలను ఆలయ కమిటీ చైర్మన్ కోల రవీందర్, కమీటీ సభ్యులు గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు జేరుపోతుల వెంకటస్వామి ,మాజీ ఎంపీటీసి కత్తుల రమేష్ తదితరులు ఉన్నారు.

## ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ కళాశాలలు పోటీ పడటం అభినందనీయం

**మెగా పేరెంట్స్ టీచర్ సమావేశంలో ఏసీపీ సదానందం**



హుస్నాబాద్: ప్రైవేటు కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలు పోటీ పడటం అభినందనీయమని హుస్నాబాద్ ఏసీపీ సదానందం అన్నారు. హుస్నాబాద్ ప్రభుత్వ బాలుర కళాశాలలో శుక్రవారం ప్రిన్సిపల్ సిహెచ్. గంగాధర్ అధ్యక్షతన మెగా పేరెంట్స్ టీచర్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏసీపీ సదానందంతో పాటు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కే. లింగమూర్తి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాలలో డిజిటల్ బోధనకు ఏర్పాటు చేసిన ఇంటరాక్టివ్ ప్యానెల్స్‌ను వారు ప్రారంభించారు. అనంతరం ఏసీపీ సదానందం మాట్లాడుతూ... కళాశాలలో డిజిటల్ విధానం అమలులోకి రావడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రత్యేక వెబ్‌సైట్ ద్వారా విద్యార్థులు తమ వ్యక్తిగత మార్కులను చూసుకునే సదుపాయం కల్పించడం ప్రశంసనీయమన్నారు. విద్యార్థుల కోసం కళాశాలలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు శ్లాఘనీయమని తెలిపారు. తల్లిదండ్రులు అధ్యాపక బృందానికి మరింత సహకరిస్తే విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కే. లింగమూర్తి మాట్లాడుతూ... ప్రభుత్వం పేద విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్య అందించేందుకు కృషి చేస్తోందన్నారు. కళాశాలకు అవసరమైన ఫర్నిచర్‌ను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఇలాంటి మెగా పేరెంట్స్ టీచర్ సమావేశాలు తల్లిదండ్రుల్లో ఉత్సాహాన్ని పెంచుతాయని, ప్రభుత్వ కళాశాలల పట్ల నమ్మకాన్ని మరింత బలపరుస్తాయని పేర్కొన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్. గంగాధర్ మాట్లాడుతూ... బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కమిషనర్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ సమావేశంలో కళాశాల అభివృద్ధి కార్యక్రమాలు, విద్యార్థుల ప్రగతి నివేదికలను తల్లిదండ్రులకు వివరించామని తెలిపారు. ఈ సందర్భంగా ఉన్నత స్థానాలు సాధించిన పూర్వ విద్యార్థుల తల్లిదండ్రులను, ప్రస్తుత కళాశాల టాపర్లను సన్మానించారు.

## ఎంపీ, ఎమ్మెల్యే లకు జాతర ఆహ్వాన పత్రిక అందించిన కమిటీ సభ్యులు





జనత న్యూస్ బెజ్జంకి : మండలంలోని దేవక్కపల్లిలో ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఘనంగా నిర్వహించే శ్రీ సమ్మక్క- సారలమ్మల జాతర కార్యక్రమానికి రావాల్సిందని, స్థానిక ఎంపీ మరియు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, మరియు మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ లకు శుక్రవారం జాతర కమిటీ చైర్మన్ జంగిడి సంజీవరెడ్డి, కమిటీ సభ్యులు జంగిడి దేవా రెడ్డి, రావుల రంగారెడ్డి లు ఆహ్వాన పత్రిక అందించారు. జాతర జనవరి 28 నుండి 31 వరకు జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిషన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మైపాల్ రెడ్డి, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు కొలిపాక రాజు, గ్రామస్తులు రావుల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నోటుబుక్కుల పంపిణీ



జనత న్యూస్ బెజ్జంకి : మండలంలోని వడ్లూరు, బెజ్జంకి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం వసంత పంచమి సందర్భంగా లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థుల కు ఉచిత నోటుబుక్కులను పంపిణీ చేశారు. వడ్లూరు ప్రభుత్వ పాఠశాలలో లైన్స్ క్లబ్ మెంబర్స్ చెన్నాడి.సుధాకర్ రెడ్డి, అన్నాడి అనంతరెడ్డి, రా సూరి మల్లికార్జున్ లు విద్యార్థులకు అందించగా, బెజ్జంకి పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వడ్లకొండ శ్రీనివాస్ అధ్యక్షతన లైన్స్ క్లబ్ అధ్యక్షులు వెల్డి సత్యనారాయణ విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వడ్లూరు గ్రామ సర్పంచ్ పులి రమేష్ గౌడ్, ఉప సర్పంచ్ బెజ్జంకి మరియా అనిల్, పాఠశాల ఉపాధ్యాయులు, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నేత కటకం లోకేష్ ఆధ్వర్యంలో వసంత పంచమి వేడుకలు



కరీంనగర్, జనతా న్యూస్ : కరీంనగర్ బీజేపీ మీడియా కన్వీనర్ కటకం లోకేష్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని 25వ డివిజన్‌లో వసంత పంచమి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు పలకలు, బలపాలు, స్నాక్స్ పంపిణీ చేశారు. పిల్లల్లో విద్యాపట్ల ఆసక్తిని పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా కటకం లోకేష్ మాట్లాడుతూ, చదువుల తల్లి సరస్వతి దేవి అనుగ్రహం చిన్నారులపై ఎల్లప్పుడూ ఉండాలని, వారికి జ్ఞానం, విద్య, మేధోశక్తి ప్రసాదించాలని ఆ అమ్మవారిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. వసంత పంచమి సందర్భంగా చిన్నారుల్లో విద్యాపట్ల చైతన్యం పెరగాలన్నదే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అంగన్వాడి సిబ్బంది, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## "అల్ఫోర్స్" విద్యాసంస్థల్లో ఘనంగా వసంత పంచమి వేడుకలు

కరీంనగర్, జనతా న్యూస్ : కరీంనగర్ జిల్లా వావిలాలపల్లి ప్రాంతంలోని అల్ఫోర్స్ విద్యాసంస్థల కేంద్ర కార్యాలయంలో వసంత పంచమి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి క్రతువును ప్రారంభించారు. వేద బ్రాహ్మణుల సమక్షంలో ప్రత్యేక పూజలు, హోమాలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, వసంత పంచమి విద్యార్థులకు ఒక గొప్ప పర్వదినమని, సకల విద్యాప్రదాయిని అయిన సరస్వతి మాతను ఆరాధించడం ద్వారా జ్ఞానం, వివేకం, బుద్ధి, ధైర్యం, విజయం లభిస్తాయని పేర్కొన్నారు. శిశిర ఋతువుకు ముగింపు పలికి వసంత ఋతువుకు స్వాగతం పలికే పర్వదినమే వసంత పంచమి అని తెలిపారు. వేదవ్యాసుడు, వాల్మీకి మహర్షి వంటి మహానుభావులు సరస్వతి మాతను ఆరాధించి మహాగ్రంథాలను రచించారని గుర్తు చేశారు. కాశ్మీర్, బాసర వంటి ప్రాంతాల్లో అమ్మవారి ఉత్సవాలు వైభవంగా జరుగుతాయని వివరించారు. ఉత్సవాల్లో భాగంగా సరస్వతి దేవి విగ్రహానికి వివిధ ద్రవ్యాలు, ఫలాలు, పంచామృతాలతో అభిషేకం చేసి, పుష్పాలతో అలంకరించారు. విద్యార్థులకు కలాలు పంపిణీ చేయగా, ప్రతి విద్యార్థి నిత్యం సరస్వతి శ్లోకాలను అభ్యసించి విద్యలో ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. ప్రతి సంవత్సరం వసంత పంచమిని అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో గొప్ప పండుగలా నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతుందని, ఈ ఏడాది కూడా రెట్టింపు భక్తిశ్రద్ధలతో సరస్వతి హోమంతో పాటు కార్యక్రమాలను ఘనంగా నిర్వహించామని నిర్వాహకులు తెలిపారు. విద్యార్థుల శుభ ఫలితాలు, సమాజ శ్రేయస్సు కోసమే ఈ వేడుకలు నిర్వహించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## రైతుల సౌకర్యార్థం కొత్త రోడ్డు నిర్మాణం



జనత న్యూస్ బెజ్జంకి : మండలంలోని దాచారం గ్రామంలో శుక్రవారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద, వ్యవసాయదారుల సౌకర్యార్థం నిర్మించ తలపెట్టిన కొత్త రోడ్డు నిర్మాణానికి గ్రామ సర్పంచ్ బైరా మానస రాజేందర్ లు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సురేష్, ఉప సర్పంచ్ దిటి బాల నర్సు, వార్డు సభ్యులు రాజు, అశోక్, వనిత, కవిత, రాజు, సోనీ, మరియు ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## దాచారంలో నేతాజీ పరాక్రమ్ దివాస్



జనత న్యూస్ బెజ్జంకి : మండలంలోని దాచారం గ్రామంలో శుక్రవారం స్వాతంత్ర సమరయోధుడు, ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ బైర మానస రాజేందర్ లు పరాక్రమ్ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించి, నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నేతాజీ స్వాతంత్ర పోరాటంలో యువతకు ఎంతో స్ఫూర్తినిచ్చారని, ఆజాద్ హింద్ ఫౌజ్ దళం స్థాపనతో బ్రిటిషర్ల గుండెల్లో రైళ్లు పరిగెత్తించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ దిటి బాల నర్సు, గ్రామ కార్యదర్శి సురేష్, వార్డు సభ్యులు, అంగన్వాడి కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నమ్మిన సిద్ధాంతం కోసం, దేశ ప్రజల కోసం పోరాడిన మహానుభావుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్

**చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ డీసీసీ అధ్యక్షులు డా. మేడిపల్లి సత్యం**



కరీంనగర్, జనతా న్యూస్ : స్వాతంత్ర సమరయోధులు, ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకులు, అఖిల భారత జాతీయ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా కరీంనగర్ నగరంలోని సుభాష్ నగర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ డీసీసీ అధ్యక్షులు మేడిపల్లి సత్యం ముఖ్య అతిథిగా హాజరై, కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం తదితర నేతలతో కలిసి నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డా. మేడిపల్లి సత్యం మాట్లాడుతూ.. "రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా సాయుధ పోరాటం ద్వారానే స్వాతంత్రం సాధ్యమని నమ్మి ఆజాద్ హింద్ ఫౌజ్‌ను స్థాపించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ దేశానికి గొప్ప మార్గదర్శి. అనేకసార్లు జైలు శిక్షలు, నిర్బంధాలు ఎదుర్కొన్నా, నమ్మిన సిద్ధాంతాన్ని వదలకుండా దేశ ప్రజల కోసం అహర్నిశలు పోరాడిన మహానుభావుడు ఆయన. నేతాజీ ఆశయాలు, సిద్ధాంతాలను నేటి యువత పునికి పుచ్చుకోవాలి. కాంగ్రెస్ పార్టీ ఆయన ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేస్తుంది" అని పేర్కొన్నారు. జిల్లా కాంగ్రెస్ పక్షాన ఆ మహనీయుడికి ఘన నివాళులు అర్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యుల అంజన్ కుమార్, కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, సత్తు మల్లేశం, బానోతు శ్రావణ్ నాయక్, కొర్వి అరుణ్ కుమార్, గంట కళ్యాణి శ్రీనివాస్, కుర్ర పోచయ్య, అమీర్, చర్ల పద్మ, మహమ్మద్ అజీమ్, మూల రవీందర్ రెడ్డి, దండి రవీందర్, వంగల విద్యాసాగర్, ముస్తాన్, తంగేళ్ల కిరణ్, ఈశ్వరి, వసీం, శిల్ప, మాదాసు శ్రీనివాస్, సత్తినేని శ్రీకాంత్, తోట అంజయ్య, సిరికొండ శివప్రసాద్, యనమల మంజుల, షబానా మహమ్మద్ హనీఫ్, బత్తుల రాజు కుమార్, ఇమ్రాన్, రోళ్ళ సతీష్, ముల్కల కవితయోన, ఫజల్, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కులు, చట్టాలపై విస్తృత అవగాహన కల్పించాలి

**సర్పంచుల శిక్షణలో బాలల హక్కుల అంశాన్ని చేర్చాలి : సీతా దయాకర్ రెడ్డి**




కరీంనగర్, జనతా న్యూస్ : బాలల హక్కులు, వాటి పరిరక్షణకు సంబంధించిన చట్టాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ సీతా దయాకర్ రెడ్డి అన్నారు. తెలంగాణ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ సీతా దయాకర్ రెడ్డితో పాటు సభ్యులు మర్రిపల్లి చందన, బి. అపర్ణ, గోగుల సరిత, ప్రేమలత అగర్వాల్, బి. వచన్ కుమార్ శుక్రవారం కరీంనగర్ జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలోని పిల్లల వార్డు, ఎన్ఐసీయూ కేంద్రం, మాతా శిశు కౌన్సిలింగ్ సెంటర్‌ను సందర్శించారు. చింతకుంట అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన శుక్రవారం సభకు హాజరయ్యారు. కరీంనగర్ సఖి కేంద్రం, సప్తగిరి కాలనీలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, ప్రభుత్వ అంధుల--బధిరుల ఆశ్రమ పాఠశాలలను పరిశీలించారు. అలాగే చింతకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రేకుర్తిలోని మైనారిటీ వెల్ఫేర్ స్కూల్‌ను సందర్శించారు. అనంతరం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడేలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీతా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ, మాతా శిశు సంరక్షణ కేంద్రంలో తల్లిపాల బ్యాంకు ఏర్పాటుపై ప్రత్యేకంగా పరిశీలించాలని సూచించారు. అంధులు, బధిరుల ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు దివ్యాంగుల పింఛన్ కోసం వారి గ్రామాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, పాఠశాల స్థాయిలోనే పింఛన్ అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు పెరగడం సానుకూల పరిణామమని పేర్కొంటూ, సిజేరియన్ శాతాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించే చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని పాఠశాలల్లో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని ప్రతి అంగన్వాడి కేంద్రంలో విద్యుత్ సరఫరా తప్పనిసరిగా ఉండేలా చూడాలని అన్నారు. పాఠశాలలు, అంగన్వాడీలు, హాస్టళ్లలో దోమల నియంత్రణ చర్యలు చేపట్టాలని సూచించారు. వలస కార్మికుల పిల్లలకు జిల్లాలో ప్రత్యేక తరగతులు నిర్వహించడం అభినందనీయమని పేర్కొంటూ, క్షేత్రస్థాయిలో మరింత మందిని గుర్తించి ఈ స్కూళ్లలో చేర్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పిల్లలు లేని దంపతులు, రక్తసంబంధీకుల నుంచి దత్తత తీసుకునే వారికి చట్టబద్ధమైన దత్తత విధానాలపై అవగాహన కల్పించాలని సూచించారు. సఖి కేంద్రంలో ఆశ్రయం పొందుతున్న మహిళలకు మహిళా చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. సర్పంచుల శిక్షణ కార్యక్రమాల్లో భాగంగా బాలల హక్కుల చట్టాలపై ప్రత్యేక అంశాన్ని చేర్చాలని, అవసరమైతే బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులను శిక్షణకు ఆహ్వానించాలని సీతా దయాకర్ రెడ్డి సూచించారు. ఈ సమావేశంలో సిడబ్ల్యూసీ చైర్‌పర్సన్ ధనలక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి, డిసిపిఓ పర్వీన్, విద్యాశాఖ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, చైల్డ్‌లైన్ కోఆర్డినేటర్ సంపత్, డిహెచఈడబ్ల్యూ కోఆర్డినేటర్ శ్రీలత, సఖి అడ్మిన్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కల్లెపెల్లిలో ఓటు ప్రతిజ్ఞ



జనత న్యూస్ బెజ్జంకి: మండలంలోని కల్లేపల్లి గ్రామంలో శుక్రవారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ బిగుల్ల మోహన్ పంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్తులతో కలిసి ఓటు హక్కు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం 18 సంవత్సరాలు నిండిన ప్రతి భారత పౌరుడికి ఓటు హక్కు కల్పించిందని, గ్రామంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు, ఓటు హక్కు నమోదు చేసుకోవాలని సూచించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా ఉండండి

**పేదలకోసం కాంగ్రెస్ పనిచేస్తుంది**

**ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ**



తిమ్మాపూర్, జనతా న్యూస్ : పేద ప్రజల కోసం పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉ ంటూ ప్రజా పాలనకు ప్రోత్సాహం అందించాలని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. శుక్రవారం తిమ్మాపూర్ పరిధిలోని యాదవులపల్లిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులను ప్రారంభించారు. యాంత్రీకరణ సబ్సిడీ కింద డివిజన్ పరిధిలోని రైతులకు పనిముట్లను అందజేశారు. అనంతరం మండలంలోని సర్పంచులను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ... విద్య ప్రతీ వ్యక్తిని ఉన్నత స్థాయికి తీసుకెళ్తుందని, తెలంగాణ ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయం కి ప్రాధాన్యతను ఇస్తుందని అన్నారు. ప్రజాపాలనలో భాగంగా ఆరు గ్యారంటీలను అమలు చేస్తూ, అందరికీ ఇంటర్నేషనల్, కార్పొరేట్ విద్యను ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ లను ఏర్పాటు చేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం విద్యను నిర్లక్ష్యం చేసిందని అన్నారు. విద్యతో వ్యక్తి, కుటుంబం, గ్రామం, దేశం బాగుపడుతుందని అన్నారు. రెండేళ్లలో పనులు పూర్తయి పాఠశాల ప్రారంభం అవుతుందని తెలిపారు. తల్లిదండ్రులు ఇళ్లలో పిల్లలకు సెల్ ఫోన్లు ఇవ్వకుండా, టీవీలు పెట్టకుండా పిల్లల విద్య పట్ల దృష్టి పెట్టాలని సూచించారు. పేదలకోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచిస్తుందని అన్నారు. రైతులకు రుణ మాఫీ, రైతు భరోసా ఇచ్చిందని, ఇప్పుడు నియోజక వర్గంలో రూ. 35 లక్షలతో సబ్సిడీపైన వ్యవసాయ పనిముట్లు అందిస్తుందని తెలిపారు. సర్పంచులు గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని అన్నారు. గ్రామాల్లో ప్రతీ ఒక్కరూ కాంగ్రెస్ ప్రభుత్వానికి సహకరిస్తూ, ఆదరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, సర్పంచ్ గంకిడి లక్ష్మారెడ్డి, డిపీవో జగదీశ్వర్, డీఏవో భాగ్యలక్ష్మి, ఏడి శ్రీధర్, తహసిల్దార్ శ్రీనివాసరెడ్డి, ఎంపీడీవో రాజీవ్ మల్హోత్ర, పలు గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# 17.86 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు


**పెద్దపల్లిని అందమైన సిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యం : ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**



పెద్దపల్లి, జనతా న్యూస్ : పెద్దపల్లి పట్టణ అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని రూ. 17.86 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపనలు చేశారు. పట్టణంలోని వివిధ వార్డుల్లో రోడ్లు, డ్రైనేజీలు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఈ నిధులు వినియోగించనున్నట్లు తెలిపారు. 4వ, 5వ, 6వ, 12వ, 19వ, 20వ, 25వ, 26వ, 27వ, 30వ, 34వ, 35వ వార్డుల్లో కోట్ల రూపాయల నిధులతో చేపట్టనున్న పనులకు శంకుస్థాపనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పెద్దపల్లి పట్టణాన్ని ఆధునిక సదుపాయాలతో అందమైన నగరంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. పట్టణ అభివృద్ధికి అవసరమైతే మరిన్ని నిధులు కూడా మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల అభివృద్ధి అవసరాలపై అడిగిన ప్రతిపాదనలకు సానుకూలంగా స్పందిస్తూ నిధులు మంజూరు చేస్తున్నారని పేర్కొన్నారు. యుఐడీఎఫ్ నిధుల కింద పెద్దపల్లి పట్టణానికి రూ. 63 కోట్ల అభివృద్ధి నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ప్రజల చిరకాల వాంఛ అయిన బస్సు డిపో ఏర్పాటుతో జిల్లాకు ప్రత్యేక గుర్తింపు వచ్చిందని చెప్పారు. మున్సిపల్ సమస్యలను ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తూ పరిష్కారాలు చూపుతానని హామీ ఇచ్చారు. అధికార పార్టీ అభ్యర్థులను గెలిపిస్తేనే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు కంటిమీద కునుకు లేకుండా పనిచేస్తున్నానని ఎమ్మెల్యే విజయరమణ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, ఏఈ, ప్రజాప్రతినిధులు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

# "పూటకో పార్టీ మారే మాజీ మేయర్ సునీల్ రావు.. ఊసరవెల్లికీ సిగ్గే"

**అధికారాన్ని చూసి పార్టీలు మారే 'జంపు జిలాని' -- ములకల ప్రవీణ్ తీవ్ర విమర్శలు**




కరీంనగర్, జనతా న్యూస్ : మాజీ మేయర్ సునీల్ రావుపై టీపీసీసీ మాజీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ములకల ప్రవీణ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. అధికారమున్న పార్టీ వైపే ఎప్పటికప్పుడు జంపు చేసే వ్యక్తిగా సునీల్ రావును అభివర్ణిస్తూ, "పూటకో పార్టీ మారే నాయకుడిని చూసి ఊసరవెల్లి కూడా సిగ్గుపడుతుంది" అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సునీల్ రావు తన రాజకీయ ప్రస్థానం ఎక్కడ మొదలైందో గుర్తు చేసుకోవాలని అన్నారు. దివంగత వెలిచాల జగపతిరావు వెంట తిరిగి రాజకీయంగా ఎదిగిన సునీల్ రావు, ఇప్పుడు వారి కుమారుడు రాజేందర్ రావుపై అన్‌పార్లమెంటరీ భాషలో విమర్శలు చేయడం సరికాదన్నారు. మేయర్‌గా ఉన్న సమయంలో నగర అభివృద్ధికి ఏం చేశారో ప్రజలకు వివరించాలని ప్రశ్నించారు. స్మార్ట్ సిటీ నిధుల విషయంలో తన వెంట ఉన్న మాజీ కార్పొరేటర్లే అవినీతి ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. మచ్చలేని రాజకీయ జీవితం కలిగిన రాజేందర్ రావును విమర్శించే నైతిక హక్కు సునీల్ రావుకు లేదన్నారు. వెయ్యి కోట్ల పనులు చేశానని చెప్పుకుంటున్న సునీల్ రావు, అందులో తన వాటా ఎంత అన్నదీ ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. బండి సంజయ్ మెప్పు పొందాలనే ఉద్దేశంతోనే రాజేందర్ రావుపై విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. రాజేందర్ రావు కాంగ్రెస్ ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్‌లో చేరుతున్నారని, కార్పొరేషన్‌పై కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల్లో ఇప్పటికే 3--4 అమలవుతున్నాయని, మిగిలినవీ అమలు చేస్తామని చెప్పారు. గత ప్రభుత్వ అప్పులను క్రమంగా తీర్చుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నది సీఎం రేవంత్ రెడ్డి అని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి, ఆర్టీసీని అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్నారని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ప్రశంసించారు. ఇకపై సునీల్ రావు అవాకులు-చవాకులు మాట్లాడితే కాంగ్రెస్ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని ములకల ప్రవీణ్ హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు కుంభాల రాజు కుమార్, సిరికొండ శివప్రసాద్, ఇరుమల్ల మల్లేశం పాల్గొన్నారు.

# పనిదినాల పెంపుదలే లక్ష్యంగా 'వి.బి.జి రాంజీ' చట్టం : కృష్ణారెడ్డి

**కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు వ్యాఖ్యలు**



మంచిర్యాల, జనతా న్యూస్ : ఉపాధి హామీ కూలీల సంక్షేమం కోసం కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ప్రతిష్టాత్మక మార్పులు చేపడుతోందని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి తెలిపారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన 'వి.బి.జి రాంజీ' వర్క్‌షాప్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉపాధి హామీ పనిదినాలను 100 రోజుల నుంచి 125 రోజులకు పెంచడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌ను రూ. 86 వేల కోట్ల నుంచి రూ. 1.5 లక్షల కోట్లకు పెంచిందని తెలిపారు. కొత్తగా తీసుకొచ్చిన 'వి.బి.జి రాంజీ' చట్టం ద్వారా అర్హులైన ప్రతి పేదవానికి 125 రోజుల పని కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తోందని చెప్పారు. నిర్ణీత పనిదినాలు కల్పించని పక్షంలో ప్రభుత్వమే నష్టపరిహారం చెల్లించాల్సిన నిబంధన ఇందులో ఉందని స్పష్టం చేశారు.

కేవలం చట్టంలో 'రాముడి' పేరు ఉందనే అక్కసుతో కాంగ్రెస్ పార్టీ దీనిపై అసత్య ప్రచారాలు చేస్తోందని ఆయన విమర్శించారు. యూపీఏ ప్రభుత్వ పదేళ్ల పాలనలో ఉపాధి హామీ పథకానికి రూ. 1.80 లక్షల కోట్లు మాత్రమే కేటాయించారని, అయితే నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం గత పదేళ్లలో రూ. 8 లక్షల కోట్లకు పైగా నిధులు కేటాయించి గ్రామీణాభివృద్ధికి బలమైన పునాది వేసిందని కొనియాడారు. గ్రామీణ ఉపాధి, పేదల సంక్షేమమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తోందని, ఈ చట్టం ద్వారా కూలీల జీవితాల్లో ఆర్థిక భద్రత పెరుగుతుందని కృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ గోపతి రాజయ్య, జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలి



## హ్యాండ్‌బుక్‌ను క్షుణ్ణంగా చదవాలి : కలెక్టర్ పమేలా సత్పతి

### కలెక్టరేట్ ఆడిటోరియంలో ఆర్వో, ఏఆర ఓలకు శిక్షణ కార్యక్రమం

కరీంనగర్, జనతా న్యూస్ : పొరపాట్లకు తావివ్వకుండా మున్సిపల్ ఎన్నికలను సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులకు సూచించారు. శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లాలోని కరీంనగర్ నగరపాలిక, హుజురాబాద్, చొప్పదండి, జమ్మికుంట మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి టీఓటీ, ఆర్వో, ఏఆర ఓలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, ఎన్నికల హ్యాండ్‌బుక్‌ను పూర్తిగా చదివి, నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సిబ్బందికి సూచించారు. ఎన్నికల నిర్వహణలో ఆర్వోల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. నామినేషన్ల స్వీకరణ, అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు నుంచి ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ప్రతి దశలో అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో ప్రతి అంశాన్ని జాగ్రత్తగా పరిశీలిస్తూ ఏఆర ఓలు, క్షేత్రస్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని సూచించారు. విధులను బాధ్యతగా నిర్వహిస్తూ క్రాస్ చెక్ చేసుకుంటూ, సమస్యలు తలెత్తకుండా ముందుచూపుతో పనిచేయాలని ఆదేశించారు. పోస్టల్ బ్యాలెట్ విధానం, నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ ప్రక్రియ, అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు తదితర అంశాలపై స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు. ఏవైనా అనుమానాలు ఉన్నట్లయితే వెంటనే ఉన్నతాధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా నగరపాలిక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల సమయంలో అధికారులు, సిబ్బంది పూర్తి అప్రమత్తతతో వ్యవహరించాలని సూచించారు. ఆర్వోలు, ఏఆర ఓలు తమ విధులను పక్కాగా నిర్వహిస్తూ ఎన్నికల ప్రక్రియను సజావుగా పూర్తిచేయాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మాస్టర్ ట్రైనర్లు, ఎన్నికల అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# యువ ప్రతిభను ప్రోత్సహించడంలో టీజీఐసీ కీలకపాత్ర

### ఆవిష్కరణలు పోటీ మార్కెట్‌కు తట్టుకునేలా ఉండాలి : జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




కరీంనగర్, జనతా న్యూస్ : యువత ప్రతిభను, ఆవిష్కరణలను ప్రోత్సహించడంలో తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్ (టీజీఐసీ) కీలక పాత్ర పోషిస్తున్నదని, యువ ఆవిష్కర్తల ఆలోచనలు పోటీ మార్కెట్‌కు తట్టుకునే విధంగా రూపుదిద్దుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జిల్లాలోని ఔత్సాహిక ఆవిష్కర్తలు, స్టార్టప్ వ్యవస్థాపకులను ప్రోత్సహించడంలో భాగంగా టీజీఐసీ ఆధ్వర్యంలో కరీంనగర్ ఐటీ టవర్‌హాలో "ఇన్నోవేషన్ పంచాయత్" కార్యక్రమం నిర్వహించారు. ఈ సదస్సుకు కరీంనగర్, సిద్దిపేట, మంచిర్యాల, భూపాలపల్లి, పెద్దపల్లి, సిరిసిల్ల, జగిత్యాల జిల్లాల నుంచి 60కిపైగా ఔత్సాహిక వ్యవస్థాపకులు, విద్యార్థులు హాజరయ్యారు. నిధుల సేకరణ, వ్యాపార విస్తరణ, మార్కెటింగ్ వ్యూహాలపై తమ సందేహాలను నిపుణులతో చర్చించి నివృత్తి చేసుకున్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, ఆవిష్కరణ అనేది సవాళ్లతో కూడిన ప్రక్రియ అని, అమలు దశలో అనేక అడ్డంకులు ఎదురవుతాయని అన్నారు. వాస్తవ ప్రపంచ అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తులను తీర్చిదిద్దడం చాలా అవసరమని పేర్కొన్నారు. ఆవిష్కరణలలో ఎదురయ్యే కష్టాలను విజయానికి మార్గాలుగా భావించి ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రదర్శించిన ఆలోచనలు సమాజానికి ఉపయోగపడే పరిష్కారాలుగా మారాలని ఆకాంక్షించారు. యువత తమ ఆవిష్కరణలకు ప్రభుత్వ ప్రోత్సాహాలపైనే ఆధారపడకుండా, మార్కెట్లో స్వతంత్రంగా నిలబడే స్థిరత్వాన్ని సాధించాలని ఆమె సూచించారు. కాలానుగుణంగా సాంకేతికతను నవీకరించుకుంటూ ముందుకు సాగాలని తెలిపారు. తెలంగాణ యువతలో అపారమైన సృజనాత్మక శక్తి ఉందని, సరైన మార్కెట్ అవకాశాలు లభిస్తే అంతర్జాతీయ స్థాయిలోనూ రాణిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీజీఐసీ సీఈవో మేరాజ్ ఫహీమ్, కమ్యూనికేషన్ మేనేజర్ బుద్ధవరపు వాణి పాల్గొన్నారు.

# ఓటు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ గుర్తించాలి




### జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్, జనతా న్యూస్ : ప్రజాస్వామ్యంలో ఎంతో విలువైన ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ గుర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ఈనెల 25న జరగనున్న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్, అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మి కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అధికారులు, కార్యాలయ ఉద్యోగులతో కలిసి ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా స్వేచ్ఛగా, స్వతంత్రంగా తమ ఓటు హక్కును వినియోగించుకుంటామని, ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తూ దేశ పౌరుడిగా బాధ్యతగా వ్యవహరిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటరుగా నమోదు కావాలని, ఎన్నికల సమయంలో విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి ప్రాణమని, దాని విలువను గుర్తించి చైతన్యవంతమైన పౌరులుగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

### ఇంజనీరింగ్ అధికారులకు కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ఆదేశాలు



కరీంనగర్, జనతా న్యూస్ : నగరపాలక సంస్థ పరిధిలో వివిధ స్కీంలు, గ్రాంట్ల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కరీంనగర్ నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఇంజనీరింగ్ విభాగం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 15వ ఆర్థిక సంఘం, స్వచ్ఛ భారత్ మిషన్, సబ్ ప్లాన్, ఎంపీ ల్యాడ్స్, ఇతర స్కీంల గ్రాంట్ల నిధులతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులపై కమిషనర్ సుదీర్ఘంగా సమీక్షించారు. పెండింగ్ పనుల స్థితిగతులపై ఇంజనీరింగ్ అధికారులతో చర్చించి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ, సంబంధిత స్కీంలు, గ్రాంట్ల నిధులతో నగరంలో చేపట్టిన పెండింగ్ అభివృద్ధి పనులన్నింటినీ వేగవంతంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పనులు పూర్తైన వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి, పూర్తైన పనులకు సంబంధించి బిల్లులు వెంటనే పెట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, సరైన క్యూరింగ్ (ఛబతీఱఅస్త్ర) జరిగేలా కాంట్రాక్టర్లకు సూచనలు ఇవ్వాలని తెలిపారు. ఎక్కడైతే పనులు ఆలస్యంగా జరుగుతున్నాయో, అక్కడ సంబంధిత కాంట్రాక్టర్లపై ఒత్తిడి తెచ్చి పనులు వేగవంతంగా పూర్తి చేయించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నగరపాలక సంస్థ పరిధిలో పారిశుధ్య నిర్వహణ, నీటి సరఫరా నిర్వహణ పనుల్లో ఎలాంటి అలస్యం జరగకుండా ప్రత్యేక దృష్టి సారించాలని ఇంజనీరింగ్ అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో ఈఈలు, డీఈలు, ఏఈలు తదితర ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షన్ 2025--2026లో ఉత్తమ ర్యాంకు సాధించాలి

### నగర పరిశుభ్రతకు ప్రజలు తోడ్పడాలి : కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ పిలుపు



కరీంనగర్, జనతా న్యూస్ : స్వచ్ఛ సర్వేక్షన్ 2025--2026లో కరీంనగర్ నగరానికి ఉత్తమ ర్యాంకు సాధించాలనే లక్ష్యంతో ప్రజలంతా నగర పరిశుభ్రతకు తోడ్పడాలని కరీంనగర్ నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ పిలుపునిచ్చారు. స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్మాణ రంగ వ్యర్థాలు, పాత నిర్మాణాల కూల్చివేత వ్యర్థాల నిర్వహణపై అవగాహన కల్పించే పోస్టర్‌ను కమిషనర్ పారిశుధ్య అధికారులు, సిబ్బందితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ, నిర్మాణ రంగంలో పాత భవనాల కూల్చివేత ద్వారా ఏర్పడే వ్యర్థాలను రీసైక్లింగ్ చేయడం జరుగుతుందని తెలిపారు. అలాంటి వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో, ఖాళీ స్థలాల్లో, కాలనీల్లో ఎక్కడపడితే అక్కడ వేయడం మున్సిపల్ చట్టం ప్రకారం నిషేధమని స్పష్టం చేశారు. నిర్మాణ వ్యర్థాల నిర్వహణ కోసం నగరపాలక సంస్థకు చెందిన సిటిజన్ బడ్డి యాప్, మొబైల్ యాప్ లేదా 9849906694 నంబర్ ద్వారా రూ.1500 ఫీజుతో బుక్ చేసుకుని సేవలు పొందాలని ప్రజలకు సూచించారు. నగరపాలక సంస్థ ద్వారా వ్యర్థాలను సేకరించి, వాటిని రీసైక్లింగ్‌కు పంపిస్తామని తెలిపారు. నగర పరిశుభ్రత పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొంటూ, వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా మున్సిపాలిటీకి సహకరించాలని ప్రజలను కోరారు. స్వచ్ఛ సర్వేక్షన్‌లో మంచి ర్యాంకు సాధించడమే లక్ష్యంగా సమిష్టిగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సానిటేషన్, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతిష్టాత్మక 'ప్రోకామ్ స్లామ్' గౌరవం సాధించిన సిద్దిపేట పోలీసులు

### నాలుగు మెట్రో నగరాల మారథాన్‌లను పూర్తి చేసిన 8 మంది కానిస్టేబుళ్లు



సిద్దిపేట, జనతా న్యూస్ : దేశవ్యాప్తంగా నిర్వహించిన నాలుగు మెట్రో నగరాల మారథాన్‌లను విజయవంతంగా పూర్తి చేసి ప్రతిష్టాత్మక 'ప్రోకామ్ స్లామ్' గౌరవాన్ని సిద్దిపేట పోలీస్ కమిషనరేట్‌కు చెందిన 8 మంది కానిస్టేబుళ్లు సాధించారు. ఈ ఘనత సాధించిన పోలీసు సిబ్బందిని సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎస్. రష్మీ పెరుమాళ్ ప్రత్యేకంగా అభినందించారు. ఒకే క్యాలెండర్ సంవత్సరంలో ముంబై (42.195 కి.మీ), ఢిల్లీ (21.09 కి.మీ), కోల్‌కతా (25 కి.మీ), బెంగళూరు (10 కి.మీ) నగరాల్లో నిర్వహించిన మారథాన్‌లను నిర్ణీత సమయంలో పూర్తి చేసిన వారికి ఈ గౌరవం లభిస్తుంది.

ఈ ఘనత సాధించినవారు : ఎం. రాజీ రెడ్డి, ఎ. హరికృష్ణ, పి. రమేష్ (ఐటీ సెల్),

జి. అశోక్, ఎస్. గోపాల్ (సిద్దిపేట ట్రాఫిక్), ఈ. భానుచందర్, కె. జగదీష్ (ఏఆర్ కానిస్టేబుళ్లు), కె. రమేష్ (తోగుట పోలీస్ స్టేషన్). ఈ సందర్భంగా కమిషనర్ ఎస్. రష్మీ పెరుమాళ్ మాట్లాడుతూ, "పోలీస్ విధుల్లో కొనసాగుతూనే ఇంత కఠినమైన మారథాన్□లకు శిక్షణ పొంది, నాలుగు మెట్రో నగరాల్లో పతకాలు సాధించడం గర్వకారణం. ఇది వారి క్రమశిక్షణ, శారీరక ధృడత్వం, అంకితభావానికి నిదర్శనం. వీరి విజయం తోటి సిబ్బందికి, యువతకు స్ఫూర్తిదాయకం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ అడ్మిన్ కుశాల్కర్ పాల్గొని విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY YAMSANI SHIVA KUMAR, PRINTED AT SRI BALAJI PRINTING PRESS, H.NO : 4-4-85, KARIMNAGAR-504001 DISTRICT TELANGANA PUBLISHED AT H.NO:6-2-7A, HANMANWADA, JAGITYAL, VIL & MDL.DIST.KARIMNAGAR 506327 EDITOR : YAMSANI SHIVA KUMAR RNI NO: TELTEL/2014/55206, CELL NO: 79-89867251 Email: janathadaily@gmail.com